సాక్షి 24|7

కర్నూలు

గురువారం 4-1-2018



దేవాదాయ శాఖపై

ఏసీబీ నిఘా

- ఈవోల ఆస్తులపై ఆరా
- అవినీతి అధికారుల్లో మొదలైన ఆందోళన

7లో



ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడిఉన్న మృతదేహాలు, క్షతగాత్రులు

వారిని రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులు. అసలే కరువు.. ఆపై స్థానికంగా ఎలాంటి 'ఉపాధీ' లేదు. ప్రతియేటా బతుకు పోరాటమే. మూటాముల్లె సర్దుకుని వలస వెళ్లాల్సిందే. లేదంటే పస్తులే శరణ్యం. ఈసారీ 'సుగ్గి'బాట పట్టారు. రెండు నెలల క్రితం తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ పత్తి కోత పనులు చేసి కాస్తోకూస్తో కూలి డబ్బు కూడబెట్టుకున్నారు. పనులు పూర్తి కావడంతో మంగళవారం సాయంత్రం స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. వస్తూ వస్తూ అక్కడ తక్కువ ధరకు దొరికిన తిండి గింజలనూ తెచ్చుకుంటున్నారు. మరో గంట ప్రయాణం సాఫీగా సాగివుంటే ఇళ్లకు చేరుకునేవారు. ఇంతలోనే విధి చిన్నచూపు చూసింది. వారు ప్రయాణిస్తున్న మినీ టిప్పర్ వాహనం టైరు పంక్చరై బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు కూలీలు దుర్మరణం చెందారు. 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆస్పరి మండలం చిన్నహోతూరు సమీపంలో బుధవారం ఉదయం 7.30 గంటలకు చోటుచేసుకుంది. మృతిచెందిన, గాయపడిన కూలీలంతా హొళగుంద మండలం కొత్తపేటకు చెందినవారు.

- ఆస్పరి/హొళగుంద/కర్నూలు హాస్పిటల్

వివరాలు 2లో ▶

సుగ్గి.. బతుకు బుగ్గి



హనుమంతమ్మ మృతదేహం వద్ద విలపిస్తున్న అన్న

మినీ టిప్పర్ బోల్తా పడి ఏడుగురు కూలీల దుర్మరణం

- 11 మందికి తీవ్రగాయాలు
- తెలంగాణకు వలసెళ్లి తిరిగొస్తుండగా ఘటన
- హొళగుంద మండలం కొత్తపేటలో విషాదం

బోల్తా పడిన టిప్పర్‌ను పరిశీలిస్తున్న ఆలూరు సీఐ అబ్దుల్ గౌస్



అటెండర్ అంటే హడల్!

3లో

సరుకు ఫుల్.. గోదాములు నిల్!

- గోదాముల కొరతతో నిలిచిపోయిన ఎగుమతులు
- కేంద్రాల్లో రైతుల కంటే వ్యాపారుల సరుకే అధికం
- మార్కెట్ కమిటీ గోదాముల్లో రెయిన్‌గన్‌లు

వివరాలు 16లో ▶



ఆందోళనలు..ఆగ్రహాలు



ఆదోని మండలం సాంబగల్లులో రస్తా సమస్య పరిష్కరించాలంటూ జన్మభూమి సభను బహిష్కరించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

- రెండో రోజు 'జన్మభూమి'లో అధికారులకు చుక్కెదురు
- వెంకటగిరిలో దళిత మహిళా సర్పంచ్‌కు అవమానం
- సాంబగల్లులో గ్రామస్తుల రాస్తారోకో
- మిడుతూరులో ఎమ్మెల్యే వర్సెస్ జెడ్పీ చైర్మన్
- కర్నూలులో అధికారులను అడ్డుకున్న సీపీఎం నేతలు

వివరాలు 6లో ▶




రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నరసమ్మ


శేఖమ్మ


గోవిందమ్మ


నారాయణ


మంగమ్మ


పరిస్థితి విషమంగా ఉన్న స్రవంతి

సుగ్గి..బతుకు బుగ్గి

ఆస్పరి/హొళగుంద/ కర్నూలు హాస్పిటల్: సుగ్గికి వెళ్లొస్తున్న కష్టజీవుల బతుకులు బుగ్గి పాలయ్యాయి. బతుకుదెరువు కోసం సుదూర ప్రాంతానికి వెళ్లి.. తిరిగి వస్తుండగా జరిగిన దుర్ఘటనలో అసలు 'బతుకు' అనేదే లేకుండా పోవడంతో వారి కుటుంబాల్లో విషాదం అలుముకుంది. వారి కుటుంబాల్లోనే కాదు..హొళగుంద మండలం కొత్తపేట గ్రామం మొత్తం కన్నీటిసంద్రంగా మారింది. 'ఎంత ఘోరం చేశావు దేవుడా' అంటూ మృతుల కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు.

కొత్తపేటలో 80 కుటుంబాలున్నాయి. దాదాపు 400 మంది నివసిస్తున్నారు. కొందరికి ఎకరా, అర ఎకరా పొలం ఉండగా.. మిగిలిన వారికి సెంటు భూమి కూడా లేదు. దాదాపు అందరూ కూలీనాలి చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వర్షాలొస్తేనే ఈ ప్రాంతంలో వ్యవసాయ పనులు దొరుకుతాయి. లేదంటే సుగ్గికి వెళ్లక తప్పదు. ఏటా బెంగళూరు, ముంబాయి తదితర సుదూర ప్రాంతాలకు వెళ్లి..అక్కడ పనులు ముగియగానే తిరిగొస్తుంటారు. ఈ ఏడాది అతివృష్టి వల్ల పంటలన్నీ దెబ్బతిన్నాయి. దీంతో ఉపాధి వెతుక్కుంటూ రెండు నెలల క్రితం దాదాపు వంద మంది కూలీలు తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దొర్లిపాడుకు చేరుకున్నారు. అక్కడ పత్తి తీసేందుకు వెళ్లేవారు. కిలో పత్తి తీస్తే రూ.7 ప్రకారం కూలి దక్కేది. ఇలా రోజుకు ఒక్కొక్కరు రూ.350 వరకు సంపాదిస్తారు. అక్కడ పనులు పూర్తి కావడం, సంక్రాంతి పండుగ కూడా దగ్గర్లో ఉండడంతో మంగళవారం సాయంత్రం స్వగ్రామానికి తిరుగు పయనమయ్యారు. రెండు బృందాలుగా వేర్వేరు వాహనాల్లో బయలుదేరారు. ఒక బృందంలోని వారు ప్రమాదానికి గంట ముందే గ్రామానికి చేరుకున్నారు. మరో బృందం వారు (35 మంది) అక్కడ తక్కువ ధరకు దొరికిన 30 క్వింటాళ్ల బియ్యం తీసుకొని మినీ టిప్పర్ వాహనం (మహేంద్ర లోడ్ కింగ్)లో వస్తుండగా బుధవారం ఉదయం ఆస్పరి మండలం చిన్నహోతూరు రైల్వే గేట్ సమీపంలో వెనుక టైరు పంక్చరై..టిప్పర్ బోల్తా పడింది. బియ్యం బస్తాలపై కూర్చుని వస్తున్న కూలీలందరూ కింద పడిపోయి.. తీవ్రంగా గాయపడ్డారు. హనుమంతమ్మ(16), నరసమ్మ (45), శేఖమ్మ (45) అక్కడికక్కడే మృతిచెందారు. నారాయణ (30), ఈరమ్మ (40), మంగమ్మ(50)లను కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా..అక్కడ చికిత్స మొదలుపెట్టకముందే నారాయణ, ఈరమ్మ చనిపోయారు. అలాగే అక్కడ చికిత్స పొందుతూ మంగమ్మ(50), ఆదోని ఆస్పత్రిలో గోవిందమ్మ (55) చనిపోయారు. మరో 11 మంది తీవ్ర గాయాలతో ఆదోని, కర్నూలు ప్రభుత్వాస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. డ్రైవర్‌తో పాటు మిగిలిన వారు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వీరంతా ఒకే గ్రామానికి చెందడంతో పాటు ఒకే సామాజిక వర్గానికి (వాల్మీకి) చెందిన వారు. వీరిలో బంధువులు కూడా ఉన్నారు. ఉదయం ప్రమాదం గురించి తెలిసిన వెంటనే గ్రామస్తులంతా నిశ్చేష్టులయ్యారు. మృతదేహాలు గ్రామానికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. మృతదేహాలపై పడి వారు రోదిస్తున్న తీరు అందర్నీ కంటతడి పెట్టించింది. గ్రామ సర్పంచ్ తిమ్మయ్య, గ్రామపెద్దలు పక్కీరప్ప తదితరులు బాధితులకు ధైర్యం చెప్పారు. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ షఫీవుల్లాతో పాటు పలువురు నాయకులు ఆదోని ఏరియా ఆస్పత్రికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే దేవరగట్టు ఆలయ మాజీ చైర్మన్ ముద్దబసవనగౌడ్, మల్లికార్జునగౌడ్ చేతుల మీదుగా ఐకేపీ ఏపీఎం రామంజనేయులు చంద్రన్న బీమా పథకం కింద అంత్యక్రియలకు గాను చెరో రూ.5 వేలు ప్రకారం ఇచ్చారు. కాగా.. సంఘటన స్థలాన్ని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎస్పీ గోపీనాథ్‌జట్టి, ఆదోని డీఎస్పీ ప్రసాద్, ఆలూరు సీఐ అబ్దుల్‌గౌస్ తదితరులు పరిశీలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శంకరయ్య తెలిపారు.



హొళగుంద మండలం కొత్తపేటలో మృతదేహాల వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు (ఇన్‌సెట్లో) సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

ఆర్తనాదాలతో దద్దరిల్లిన పెద్దాసుపత్రి

ఆస్పరి మండలం చిన్నహోతూరు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 10 మందిని చికిత్స నిమిత్తం కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారు. వీరిలో నారాయణ, ఈరమ్మ కొద్దిసేపటికే మృతి చెందగా, మంగమ్మ చికిత్స పొందుతూ కన్నుమూసింది. మృతి చెందిన నారాయణ భార్య సుంకమ్మ, కుమార్తె స్రవంతి(8) తీవ్రంగా గాయపడగా, కుమారుడు వెంకటేష్‌కు స్వల్పగాయాలయ్యాయి. వీరితో పాటు నీలమ్మ, లక్ష్మి, వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ క్యాజువాలిటీకి చేరుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. క్షతగాత్రుల్లో అధిక శాతం మందికి తలకు గాయాలయ్యాయి. వీరిలో స్రవంతి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

మృతులు వీరే

1) బోయ కోసిగి నరసమ్మ (45)

భర్త పేరు: భీమలింగప్ప(లేట్)
సంతానం : ఒక కొడుకు, ఐదుగురు కూతుళ్లు
అర ఎకరా మెట్టభూమి ఉంది.

2) బోయ ఈరమ్మ (40)

భర్త పేరు: భీమలింగప్ప(లేట్)
సంతానం : ఇద్దరు పిల్లలు
సెంటు భూమి కూడా లేదు.

3) గోవిందమ్మ (55)

భర్తపేరు: సిద్దప్ప(లేట్)
సంతానం : ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు
భూమి లేదు, కూలిపైనే జీవనం.

4) బళ్లారి శేఖమ్మ (45)

భర్తపేరు: లింగప్ప(లేట్)
సంతానం : ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు
భూమిలేదు, కూలిపైనే జీవనం.

5) బోయ హనుమంతమ్మ (16)

తల్లిదండ్రులు: గంగమ్మ, మల్లేశ్
కుటుంబానికి ఎకరా మెట్ట భూమి ఉంది.

6) బోయ నారాయణ (30)

తల్లిదండ్రులు : ఉచ్చమ్మ, రంగయ్య
సంతానం : భార్య సుంకమ్మ, ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

7) బోయ చిన్నమంగమ్మ (50)

భర్తపేరు: గిరిమల్లయ్య
సంతానం : ఒక కొడుకు, నలుగురు కుమార్తెలు
ఎకరా పొలం ఉంది.

WANTED
DTP OPERATOR
Telugu & English Typing
PROFICIENT IN
- PAGE MAKER,
- PHOTOSHOP &
- CORELDRAW

2 YEARS ADVERTISING AGENCY EXPERIENCE PREFERRED
CONTACT
99513 13995

కబడ్డీ విజేత ముజఫర్‌నగర్

కర్నూలు (టౌన్) : కల్లూరు జోన్ అండర్-17 కబడ్డీ పోటీల్లో ముజఫర్ నగర్ పాఠశాల జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో చనుగొండ్ల జిల్లా పరిషత్ పాఠశాలతో పోటీపడి గెలిచింది. బుధవారం స్థానిక పాఠశాల ఆవరణలో క్రీడాకారుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎం.ఏ.జ్యోతి మాట్లాడుతూ కల్లూరు జోన్ స్థాయిలో తమ పాఠశాల జట్టు విజేతగా నిలవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పీడీ కె. క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.



WANTED
Teachers are required for a well established English Medium School in Nandyal.
☆ Primary Teachers ☆ Incharges
☆ Upper Primary : HINDI
☆ Wardens and Care takers
Attractive Salaries
Contact : Ali, Sanjeevanagar, Nandyal. Cell : 86391 30811

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

– ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

ఆలూరు: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హొళగుంద మండలం కొత్తపేట కూలీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఆదోని ఏరియా ఆస్పత్రిలో మృతదేహాలను పరిశీలించి.. బాధిత కుటుంబాలను ఓదార్చారు. ప్రభుత్వం స్థానికంగా పనులు కల్పించకపోవడం వల్లనే వలసలు వెళ్లాల్సి వస్తోందన్నారు. వలస వెళ్లి తిరిగొస్తున్న కూలీలు మృత్యువాత పడడం దురదృష్టకరమన్నారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్, మాజీ ఇన్‌చార్జ్ వైకుంఠం మల్లికార్జున చౌదరి, సీపీఐ, సీపీఎం, బీజేపీ తదితర పార్టీల నాయకులు కూడా మృతుల కుటుంబాలకు సంతాపాన్ని తెలిపారు. అలాగే మృతదేహాలను ఆదోని డీఎస్పీ ఎ.ప్రసాద్, ఆర్డీఓ ఓబులేసు, ఆలూరు సీఐ అబ్దుల్ గౌస్ తదితరులు ఆస్పత్రిలో పరిశీలించారు.


ఆదోని ఆర్డీఓతో వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

అటెండర్ అంటే హడల్!

- అహోబిలంలో అనధికార పాలన
- మంత్రి అనుచరుడినంటూ వేధింపులు
- ఒకే రోజు ఏడుగురు సిబ్బందిని తొలగించిన వైనం
- నిరసనగా విధులు బహిష్కరించిన స్వీపర్లు

ఆళ్లగడ్డ: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ఓ అటెండర్ హడల్ పుట్టిస్తున్నాడు. మంత్రి ముఖ్య అనుచరుడినంటూ సిబ్బందిని వేధిస్తున్నాడు. తాను చెప్పినట్లే వినాలని..లేదంటే ఉద్యోగం వదిలి పెట్టి పోవాలని హుకుం జారీ చేస్తున్నాడు. క్షేత్రంలో పనిచేస్తున్న 100 మంది సిబ్బంది, అర్చకులు అందరికీ అతను చెప్పిందే వేదం. నూతన సంవత్సరం ప్రారంభం రోజైన సోమవారం రాత్రి ఒకే సారి ఏడుగురు సిబ్బందిని అటెండర్ ఆదేశానుసారం తొలగించడం చర్చనీయాంశమైంది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో.. ఎవరిని ఉద్యోగం లోనుంచి తీసి వేయిస్తాడోనని సిబ్బంది, అర్చకులు భయంతో కాలం వెళ్లదీస్తున్నారు. ఎగువ, దిగువ ఆలయాల్లో 10 మంది స్వీపర్లు విధులు నిర్వహిస్తున్నారు. మాట వినకపోవడంతో ఈవోకు చెప్పించి లక్ష్మమ్మ, పద్మావతి, పాములమ్మ అనే ముగ్గురు స్వీపర్లను విధుల నుంచి తొలగించాడు. సమయానికి పనుల్లోకి రాలేదని తొలగిస్తున్నట్లు చెప్పాడు. దీంతో మిగతా స్వీపర్లు విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్నారు.



ఎదురు చెప్పారని..

దేవస్థానంలో ప్లంబర్‌గా పనిచేస్తున్న శేఖర్‌కు కారు కడిగే డ్యూటీ వేశారు. ఈ క్రమంలో ఎగువ అహోబిలం డ్యూటీకి ఆలస్యంగా వెళ్లావని సోమవారం రాత్రి విధుల నుంచి తొలగించారు. అలాగే దిగువ అహోబిలంలో కొబ్బరికాయలు కొడుతూ, స్వామి పల్లకితో పాటు కాయకోల (దివిటి) పట్టుకుని వెళ్లే అనంతాచారి, నరసింహాచారి అనే ఇద్దరు పరిచారకులను ఆదివారం రాత్రి విధుల నుంచి తొలగించారు. వీరితో పాటు కేశాలు అనే తోటమాలిని కూడా తొలగించారు. ఎందుకు తొలగించారో కూడా తమకు తెలియడం లేదని ఈయన లబోదిబోమంటున్నారు.



విధుల నుంచి తొలగించిన స్వీపర్లు

ఏడ్చినా కనికరించలేదు



ఆటోలు దొరక్క ఒక్క గంట ఆలస్యం అయ్యిందని చెప్పినా టైంకు రాలేదు మిమ్మలను తీసేస్తున్నాం అని తీసేశారు. ఇక మీదట కరెక్టు టైంకు వస్తామని ఏడ్చినా కనికరించలేదు.

– లక్ష్మమ్మ , స్వీపరు

ఎలా బతకాలి?



15 సంవత్సరాలుగా ఇక్కడే పనులు చేస్తున్నాం. తెల్లవారు జామున 6 గంటలకు వస్తే రాత్రి 7 గంటల వరకు ఏపని చెపితే అ పని చేస్తున్నాం. కసువు ఊడ్చడం, మరుగుదొడ్లు శుభ్రం చేయడం, లడ్లు మోయడం, అన్నదానం సత్రంలో పనులు ఇలా ఒక్క నిమిషం కూడా కూర్చోకుండా అన్ని పనులు చేయిస్తారు. వాళ్లకు ఇష్టం లేక పోతే ఉద్యోగం నుంచి తీసేస్తామంటే ఎలా బతకాలి.

– ఆరోగ్యమ్మ, స్వీపరు

డ్యూటీకి కరెక్ట్‌గా రాకపోతే ఎవరినైనా తొలగిస్తాం

కసువు ఊడ్చేవారు వైకుంఠ ఏకాదశి రోజు ఎగువ అహోబిలానికి రాలేదు. డ్యూటీకి కరెక్ట్‌గా రాకపోతే ఎవరినైనా తొలగిస్తాం. కొబ్బరికాయలు కొట్టేవారు భక్తుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. అందుకే తొలగించాం.

– కామేశ్వరి, ఈఓ

ఎల్లార్తిలో గాదిలింగప్ప విగ్రహ ధ్వంసం

హొళగుంద: ఎల్లార్తి గ్రామంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు గూళ్యం గాదిలింగప్ప విగ్రహాన్ని ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కురువ కులస్తుల అరాధ్య దేవుడైన గాదిలింగప్ప తాత విగ్రహాన్ని ప్రతిష్టించారు. మంగళవారం అర్ధరాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మఠంలోకి ప్రవేశించి గాదిలింగప్ప విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న కురువ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు కాళికప్రసాద్, కులపెద్దలు గాదిలింగప్ప, బొజ్జన్న, ఎండీ హళ్లీ నాగరాజు, పెద్ద హ్యాట మల్లయ్య తదితరులు.. సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి హెడ్ కానిస్టేబుల్ భీరప్పకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు.



ధ్వంసమైన విగ్రహం

ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

7న జిల్లాకు సీఎం రాక • సిద్ధాపురం ఎత్తిపోతల పథకం ప్రారంభం

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు అన్ని శాఖల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ఈనెల 7వ తేదీన సీఎం.. జాతికి అంకితం చేయనున్నారన్నారు. 0.65 టీఎంసీల సామర్థ్యంతో ఉండే ఎత్తిపోతల పథకం కింద 1000 ఎకరాలు సాగులోకి వస్తుందన్నారు. త్వరలోనే దీనిని వెలుగోడు రిజర్వాయర్‌కు అనుసంధానించి 25 వేల ఎకరాల్లో అరుతడి పంటలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సీఎం పర్యటన సందర్భంగా క్రీడా పోటీలను ఏర్పాటు చేయాలని డీఎస్‌డీఓను, రంగోళి పోటీలను ఏర్పాటు చేయాలని ఐసీడీఎస్ పీడీని, కోలాటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డీఈఓను ఆదేశించారు. కార్యక్రమంలో జేసీ ప్రసన్న వెంకటేష్, డీఎఫ్‌ఓ సెల్వం, డీఆర్‌ఓ శశిదేవి, డీఆర్‌డీఏ , డ్వామా పీడీలు రామకృష్ణ, పుల్లారెడ్డి, సీపీఓ ఆనంద్‌నాయక్, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ శ్రీనివాసరెడ్డి, పెద్దాస్పత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీ నీటి వాటాపై కొనసాగుతున్న చర్చలు

కర్నూలు సిటీ: తుంగభద్ర డ్యామ్ నుంచి కేసీ కాలువకు రావాల్సిన నీటి వాటాపై రెండు రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. ఈ ఏడాది డ్యామ్‌లోకి 128 టీఎంసీల నీరు చేరింది. ఇందులో నుంచి కేసీకి 5.37 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉంది. ఈ నీటిని విడుదల చేయాలని జలవనరుల శాఖ ఇంజినీర్లు ఆ శాఖ ఈఎన్‌సీ వెంకటేశ్వరరావుకు ఇప్పటికే మూడు సార్లు ఇండెంట్ కోసం లేఖలు రాశారు. అయితే ఈ నీటిని తాగు నీటి అవసరాల కోసం అనంతపురం జిల్లాకు మళ్లించుకునేందుకు అనుమతులివ్వాలని కోరుతూ ఆ జిల్లాకు చెందిన ఇంజనీర్లు ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో పాటు కర్ణాటకలోని బళ్లారి, రాయచూరు ప్రాంతాలలో నెలకొన్న తాగు నీటి అవసరాలకు కేసీ నీటి వాటా వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ కర్ణాటక ఇంజనీర్లు సైతం ఏపీ ప్రభుత్వానికి లేఖలు రాశారు. ఈ మూడు లేఖలపై రెండు రోజులుగా జలవనరుల శాఖ ఉన్నతస్థాయి అధికారులు చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ఈ చర్చల్లో 3 టీఎంసీలు కేసీకి 2.37టీఎంసీలు అనంతపురం జిల్లాకు ఇచ్చే విధంగా ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఆర్‌డీఎస్(రాజోలి బండ డైవర్షన్ స్కీమ్) కాలువకు 3.5 టీఎంసీల నీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ నీటి పారుదల శాఖ ఉన్నతస్థాయి ఇంజినీర్లు..టీబీ బోర్డుకు లేఖ రాశారు. ఇది బుధవారం తమకు అందిందని బోర్డు ఎస్‌ఈ వెంకటరమణ తెలిపారు.

తెలుగు భాషా వికాసానికి ఒప్పందం

కర్నూలు(ఆర్‌యూ): తెలుగు భాషా వికాసానికి రాయలసీమ యూనివర్సిటీకి, తెలుగు భాషా వికాస ఉద్యమం కర్నూలు వారి మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. వైస్ చాన్స్‌లర్ నరసింహులు, రిజిస్ట్రార్ అమర్‌నాథ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, తెలుగు భాషా వికాస ఉద్యమం రాష్ట్రకార్యదర్శి జె.ఎ స్.ఆర్.కె. శర్మ, తెలుగు ఆచార్యులు శ్రీనివాసులు, నరసింహులు ఈ మేరకు ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆధునిక శాస్త్ర సాంకేతిక విషయాలతో పాటు వారసత్వంగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయలను భావి తరాలకు పరిచయం చేసి అభివృద్ధి పరిచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అవగాహన ఒప్పందం మేరకు తెలుగు భాష వికాస ఉద్యమం వారు.. మద్దూరు నగర్‌లోని పింగళి సూరన తోటలో నిర్వహిస్తున్న లైబ్రరీలో దాదాపు 2,000 గ్రంథాలను బీరువాలతో సహా ఆర్‌యూకు అప్పగించాలి. పరిశోధన గ్రంథాలయాన్ని ఆర్‌యూకు అనుబంధంగా ''రాయలసీమ సాహిత్య పీఠ గ్రంథాలయం''పేరు మీద భవిష్యత్తులో కొనసాగించాల్సి ఉంటుంది.



అవగాహన ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

సావిత్రీ బాయి అడుగుజాడల్లో నడుద్దాం

- వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : సంఘ సంస్కర్త సావిత్రీ బాయిపూలే అడుగుజాడల్లో నడుద్దామని వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు బీవై రామయ్య పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయ ఆచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీవై రామయ్య హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. మహిళల హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యతగా చేపట్టిన వీర వనిత సావిత్రీ బాయిపూలే అని అన్నారు. ఆనాడే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలు ప్రారంభించి పేద పిల్లలకు ఉచిత విద్యను అందించిన ఘనత సావిత్రీ బాయి పూలేదేనని వైఎస్ఆర్‌సీసీ రాష్ట్ర కార్యదర్శి దేవపూజ ధనుంజయాచారి అన్నారు. భారతీయ మొదటి ఉపాధ్యాయురాలు ఆమేనేనన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డును వైఎస్ఆర్‌సీపీ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజేంద్రప్రసాద్‌నాయుడు, శ్రీనాథ్, ఫిరోజ్‌బాషా, విజయకుమారి, సలోమి, మంగమ్మ, కరుణాకరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సావిత్రీ బాయి పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

ఐద్వా ఆధ్వర్యంలో...

సావిత్రీ బాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని ఐద్వా ఆధ్వర్యంలో ఆర్‌సీరెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి కేవీఆర్, రవీంద్ర డిగ్రీ కళాశాల విద్యార్థినులు హాజరయ్యారు. ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలమ్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.నిర్మల ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు సావిత్రీబాయి పూలే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమబాట పట్టాలన్నారు.

ఈఈగా విశ్వనాథం బాధ్యతల స్వీకరణ


కర్నూలు(న్యూసిటీ): హంద్రీ–నీవా సుజల స్రవంతి పథకం డివిజన్–2 ఈఈగా విశ్వనాథం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బనగానపల్లెలోని శ్రీశైలం కుడి కాలువలో ఈఈగా పని చేస్తున్న విశ్వనాథంను ఇటీవలే హంద్రీ–నీవా ఈఈగా నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించి అనంతపురంలోని ఎస్ఈ సుధాకర్‌బాబును కలిసేందుకు వెళ్లారు.

CMA ICWA INTER FINAL
CLASSES FROM 19-01-2018
MODERN ACADEMY
VIJAYAWADA. Cell : 94401 90494

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

కర్నూలు సేవలు

సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని	ఆది
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

బ్యూటీపార్లర్లు

ఉషా బ్యూటీపార్లర్, గణేష్ నగర్	9701593014
మణికంఠ జెంట్స్ బ్యూటీ పార్లర్	9642694670
మినాస్ బ్యూటీపార్లర్, అబ్దుల్లాఖాన్ఎస్టేట్	9394880774
అప్సర బ్యూటీ క్లినిక్, బాగూర్ నగర్	250148
బెంగళూర్ బ్యూటీపార్లర్,	9441020327
బన్ని బ్యూటీ పార్లర్,	257561
ధరణి బ్యూటీపార్లర్, ఎన్.ఆర్.పేట	222191
దయానాస్ బ్యూటీ కేర్, గాయత్రి ఎస్టేట్స్	230095
సౌందర్య బ్యూటీ క్లినిక్,	223072, 228575.
వనిత హెర్బల్ బ్యూటీ క్లినిక్, గాంధీనగర్	221047
రేష్మా హెర్బల్ బ్యూటీ పార్లర్	250828
సాయి ప్రియాంక బ్యూటీ క్లీనిక్	9394546588
సాయిశ్రీ బ్యూటీపార్లర్, గాయత్రి ఎస్టేట్	231151
దివ్యాస్ బ్యూటీ పార్లర్, గిప్సన్ కాలనీ	9494555521
శ్రీప్రియ హెర్బల్ బ్యూటీ పార్లర్, సి-క్యాంప్	9391042064
శ్రీనిధి బ్యూటీ పార్లర్, ఎస్వీ కాంప్లెక్స్	9849200356
శ్రీమెజెస్టిక్ జెంట్స్ బ్యూటీపార్లర్, ఎస్వీకాంప్లెక్స్,	9866387381

ఈవ్స్ లేడీస్ బ్యూటీ పార్లర్ (A/c), షాప్ నంబర్.12, జక్కం కాంప్లెక్స్, నంద్యాల రోడ్డు, కర్నూలు. సెల్ : 9908738801

జిమ్ సెంటర్లు

నేటి మహిళ (మహిళలకు మాత్రమే), సెంట్రల్ ప్లాజా, కర్నూలు 9949044134

యూనిక్ జిమ్ సెంటర్, 9948658658

మాధవి నగర్, నరసింగరావు పేట, కర్నూలు.

కర్నూలు స్టేడియం, జిమ్ సెంటర్, 225419

యోగా కేంద్రాలు

శ్రీ వాల్మీకి యోగా శిక్షణ కేంద్రం, మున్సిపల్ హై స్కూల్, కంట్రోల్ రూం దగ్గర, కర్నూలు. 9949125990

శ్రీ పతంజలి సాయినాథ్ యోగా శిక్షణ కేంద్రం, శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపం, కర్నూలు. 9985489496

ఉచిత యోగా శిక్షణ కేంద్రం, కెమిస్ట్రీ భవన్, జయశ్రీ హోటల్ ప్రక్కన, కర్నూలు 9885195424

ఉచిత యోగా కేంద్రం, కర్నూలు స్టేడియం 225419

శ్రీ బాలాజి నేచురోపతి క్లినిక్, డా. సి. జయప్రకాశ్‌రెడ్డి, అశోక్‌నగర్, కర్నూలు. 254005

పతంజలి యోగా ఉచిత శిక్షణ కేంద్రం పెద్దమార్కెట్ దగ్గర, కర్నూలు 9346204472

ఆర్షా విద్యా కేంద్రం, నెహ్రూ నగర్, కర్నూలు 253661

పతంజలి యోగా శిక్షణ కేంద్రం, (నియర్) ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాల నీ,94402 91641,91777 07095.ఐశ్వర్య అపార్ట్‌మెంట్స్, నెహ్రూ నగర్, కర్నూలు 9440290182.

టెలిఫోన్ ఫిర్యాదులు

ఫ్రీకాల్ (కంప్యూటర్ వాయిస్)	198
వెంకటరమణ కాలనీ ఎక్చేంజ్	252198
కలెక్టరేట్ ఎక్చేంజ్	277198
కృష్ణా నగర్ ఎక్చేంజ్	232198
బి-క్యాంప్ ఎక్చేంజ్	272198
హెడ్ పోస్టాఫీసు ఎక్చేంజ్	242198
ఎస్‌ఏపీ క్యాంపు ఎక్చేంజ్	259198
శ్రీనివాస నగర్ మెయిన్ బ్రాంచ్	228884

ఎమర్జెన్సీ సర్వీసెస్

పోలీసు	100
అంబులెన్స్	108
అగ్నిమాపకం	101
నేర నిరోధక విభాగం	1090
ట్రాఫిక్ సహాయం	1073
విద్యుత్ ఫిర్యాదులు	155333
ఆరోగ్య సమాచారం	104
ఫ్రీ నర్సీస్ (ఆరోగ్యం)	102

బ్లడ్ బ్యాంకులు

ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్	255423
రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్	255347
'విశ్వభారతి' బ్లడ్ బ్యాంక్	229294
ఆర్ఆర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్	223131

24 గం. మెడికల్ షాపులు

గౌరిగోపాల్	255499
సాయి గణేష్ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255513
సాయి ఫార్మసీ (ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో)	255065
అపోలో బుధవారపేట	279735
అపోలో గాంధీ నగర్	278968
అపోలో వన్‌టౌన్	243001
ఆర్కె మెడికల్ హాల్(కర్నూలు	

హార్ట్ అండ్ బ్రైన్ సెంటర్)	255966
శ్రీ గాయత్రి మెడికల్స్, శ్రీనివాస టాకీస్ పక్కన	9885906664

జిల్లా పోలీసు సమాచారం

కర్నూలు రేంజ్ డిఐజి	9440627214
ఎస్పీ కార్యాలయం	225700
ఎ.ఎస్.పి	9440795501
కర్నూలు డిఎస్‌పి	9440795511
కంట్రోల్ రూం	100, 221001
కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్	220093
ట్రాఫిక్ పోలీస్ స్టేషన్	246100
వన్ టౌన్ పోలీస్ స్టేషన్	240012
టు టౌన్ పోలీస్ స్టేషన్	220189
3వ పట్టణ పోలీస్ స్టేషన్	277187
4వ పట్టణ పోలీస్‌స్టేషన్	259462
నేర పరిశోధనా కేంద్రం (సిసిఎస్)	220033
ఉలిందకొండ పోలీస్ స్టేషన్	237133

విద్యుత్ సమాచారం

సెంట్రల్ సెక్షన్, పవర్ హౌస్	221919, 221918
బళ్లారి రోడ్డు సెక్షన్	250577
ఇండస్ట్రియల్ ఎస్టేట్	233304
బి-క్యాంపు సెక్షన్	229862
ఓల్డ్ టౌన్ సెక్షన్	240276

పెద్దాసుపత్రిలో నేటి ఓపీ

కర్నూలు(జిల్లా పరిషత్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ రోజు(గురువారం) ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ఓపీ రోగులకు చికిత్స చేస్తారు. ఆయా విభాగాల్లో ప్రొఫెసర్లతో పాటు అసిస్టెంటు ప్రొఫెసర్లు, పీజీవైద్యులు రోగులకుసేవలు అందిస్తారు.

ఓపీ నెం.	డిపార్టుమెంటు	డాక్టరు పేరు
09	జనరల్ మెడిసిన్	రాజశేఖర్
14	జనరల్ సర్జరీ	జిలాని
34,35	స్త్రీవ్యాధులు(గైనిక్)	జ్యోతిర్మయి
17	చిన్నపిల్లల వ్యాధులు(పీడియాట్రిక్)	రమాదేవి
27	చెవి, ముక్కు,గొంతు(ఈఎన్‌టీ)	భానుమూర్తి
06	ఆర్థోపెడిక్(ఎముకల వ్యాధులు)	రఘునందన్
25	చర్మవ్యాధులు,సుఖవ్యాధులు	గౌతమి
31	దంతచికిత్స	ఉషారాణి
29	అంటువ్యాధులు	శ్రీకాంత్
30	మానసిక వ్యాధులు	రంజిత్‌కుమార్
38	క్యాన్సర్	ఉమామహేశ్వరరెడ్డి
05	న్యూరాలజీ	శ్రీనివాసులు
24	ప్లాస్టిక్ సర్జరీ	మంజులాబాయి
26	గ్యాస్ట్రో ఎంట్రాలజీ	బి.శంకరశర్మ

వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు

కర్నూలు

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
వేరుశనగ	రూ. 1,702	రూ. 4,161
ఆముదం	రూ. 3,781	రూ. 3,928
ఉల్లి	రూ. 1,500	రూ. 3,760
వట్టి మిర్చి	రూ. 1,500	రూ. 7,700
శనగలు	రూ. 4,190	రూ. 4,196
కందులు	రూ. 2,900	రూ. 4,412
మొక్కజొన్న	రూ. 1,218	రూ. 1,237
వాము	రూ.6,120	రూ.10,099

ఫోన్ నం : 257204, 257661

ఆదోని

పంట	తక్కువ ధర	ఎక్కువ ధర
పత్తి	రూ. 3601	రూ. 5298
వేరుశనగ	రూ. 2359	రూ. 4309
పొద్దుతిరుగుడు	రూ. 2801	రూ. 2931
ఆముదాలు	రూ. 2610	రూ. 3960

ఆదోని మార్కెట్ యార్డు కాల్ సెంటర్: 18004252699

ఫోన్: 08512–252620

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.



సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –10 ఖాళీ ఉన్నాయి

రూ.50 గదులు –25 ఖాళీ ఉన్నాయి

రూ.100 గదులు –55 ఖాళీ ఉన్నాయి

రూ.500 గదులు –10ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి

వసంతోత్సవం –150 ఖాళీ ఉన్నాయి

ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అస్సాం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

కర్నూలు వాతావరణం

గరిష్టం కనిష్టం

32.8/16.0

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేంపెంట్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 క్రీస్ట్‌షో
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డీ సాయిబాబా మహత్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 పాంపైూ నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆఫ్టర్‌షాక్
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్–2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హస్టిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 పాపే
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 రెంగా
సా.06.09 రేసింగ్‌బాజ్ 3
రా.09.00 షూటౌట్
రా.11.49 షేర్ ఏ జిగర్

చేతివృత్తులతో మహిళలకు ఉపాధి



కుట్టుశిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శకుంతల

కర్నూలు(అర్బన్) : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చేతివృత్తులపై ఆసక్తి పెంచుకోవాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాళ్లు జి.శకుంతల సూచించారు. బుధవారం స్థానిక అశోక్‌నగర్ పంప్‌హౌస్ ఎదుట ఉన్న రాయలసీమ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనలో భాగంగా పేద మహిళల అభివృద్ధికి అనేక సామాజిక, సాంఘిక, సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. నగరంలోని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. టైలరింగ్ శిక్షణ నేర్చుకోవాలనుకున్న మహిళలు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు. ప్రధాన కార్యదర్శి ఎన్.లీలావతి, ట్రెజరర్ పి.మహాలక్ష్మి పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు సెల్ 7386909207, 9052494999 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఆంధ్రాబ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

కర్నూలు మెయిన్, పెద్ద మార్కెట్ దగ్గర, కర్నూలు - 518 001. టెలిఫోన్ నెం. 08518-289570, 289546

అమ్మకంను తెలియజేస్తూ రుణగ్రస్తునికి ఇవ్వబడిన నోటీసు (30 రోజుల నోటీసు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 6 (2) / 8 (6) ప్రకారం

శ్రీ పి.నరసింహమూర్తి, 2002 నాటి చట్టం 54 క్రింద అధీకృత అధికారి, 0320, కర్నూలు శాఖ ఆంధ్రాబ్యాంక్ వారి నుండి

దిగువ వారికి : రుణగ్రస్తుడు : మెసర్స్ భానుతేజ ఇండస్ట్రీస్ స.నెం. 193, చెట్ల మల్లాపురం గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా.

రిజిష్టర్డు కార్యాలయం : హెచ్.నెం. 45/142-ఎ-11, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు

రుణగ్రస్తుడు 1	రుణగ్రస్తుడు 2	రుణగ్రస్తుడు 3	రుణగ్రస్తుడు 4
శ్రీ వివిల్వి రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్ రోడ్ నెం.3, వెంకటరమణ కాలనీ, కర్నూలు - 518 003	శ్రీ బి.శాంతిలాల్ జైన్, తండ్రి షాబుర్మాల్ జైన్, ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు	శ్రీ వి.సత్యనారాయణ తండ్రి వివిల్వి రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌వి ఆర్ ప్యారడైజ్, రోడ్ నెం.3, వెంకటరమణ కాలనీ, కర్నూలు	శ్రీ బి.సురేష్ కుమార్ జైన్ తండ్రి షా బూర్మాల్ జైన్, ఇ.నెం.18/100ఎ-49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
మార్టిగేజిదారుడు 1	**మార్టిగేజిదారుడు 2**	**మార్టిగేజిదారుడు 3**	**మార్టిగేజిదారుడు 4**
శ్రీ వివిల్వి రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, రోడ్ నెం.3, వెంకటరమణ కాలనీ, కర్నూలు - 518 003	శ్రీ వి.సత్యనారాయణ తండ్రి వివిల్వి రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, రోడ్ నెం.3, వెంకటరమణ కాలనీ, కర్నూలు	శ్రీమతి పార్వతిబాయ్ భర్త షా బూర్మాల్ జైన్. ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.	శ్రీమతి రింకు భర్త ముఖేష్‌కుమార్, ఇ.నెం.18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.
మార్టిగేజిదారుడు 5	**మార్టిగేజిదారుడు 6**	**మార్టిగేజిదారుడు 7**	
శ్రీమతి వి.సంధ్య భర్త వివిల్వి. రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్ రోడ్ నెం.3, వెంకటరమణ కాలని, కర్నూలు - 518 003	షా బూర్మాల్ జైన్ తండ్రి హిమ్మత్ లాల్, ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.	శ్రీ బి.మనోజ్‌కుమార్ జైన్, తండ్రి షా బూర్మాల్ జైన్. ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.	
గ్యారంటీదారుడు 1	**గ్యారంటీదారుడు 2**	**గ్యారంటీదారుడు 3**	**గ్యారంటీదారుడు 4**
శ్రీ వివిల్వి రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, రోడ్ నెం.3, వెంకటరమణ కాలనీ, కర్నూలు - 518 003	శ్రీ బి.బి.శాంతిలాల్ జైన్, తండ్రి షాబూర్మాల్ జైన్, ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు	శ్రీ వి.సత్యనారాయణ తండ్రి వివిల్వి రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, రోడ్ నెం.3, వెంకటరమణ కాలనీ, కర్నూలు	శ్రీ బి.సురేష్ కుమార్ జైన్ తండ్రి షా బూర్మాల్ జైన్, ఇ.నెం.18/100ఎ-49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
గ్యారంటీదారుడు 5	**గ్యారంటీదారుడు 6**	**గ్యారంటీదారుడు 7**	**గ్యారంటీదారుడు 8**
శ్రీమతి పార్వతిబాయ్ భర్త షా బూర్మాల్ జైన్. ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.	శ్రీమతి రింకు భర్త ముఖేష్‌కుమార్, ఇ.నెం.18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.	శ్రీమతి వి.సంధ్య భర్త వివిల్వి. రంగనాథ్, ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్ రోడ్ నెం.3, వెంకటరమణ కాలని, కర్నూలు - 518 003	షా బూర్మాల్ జైన్ తండ్రి హిమ్మత్ లాల్, ఇ.నెం. 18/100ఎ-49, షాపు నెం.27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు.

విషయం : సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (2002 నాటి చట్టం 54) క్రింద ఆంధ్రాబ్యాంకుకు బకాయిపడిన మొత్తాలు వసూలు చేయుటకు మీకు చెందిన ఆస్తుల అమ్మకం.

నా ద్వారా / బ్యాంకు సెక్షన్ 13(2) క్రింద తేది 18-05-2016 డిమాండ్ నోటీస్ ద్వారా కోరినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. నేను పైన వివరించిన చట్టం ద్వారా లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తులను తేది 29-07-2016, 30-07-2016, 01-08-2016 లలో స్వాధీన పర్చుకోవటం జరిగింది. సదరు ఆస్తులు స్వాధీనం చేసుకొన్నప్పటికీ , మీరు ఆంధ్రాబ్యాంకుకు బకాయిపడిన బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని ఈ నోటీసు ఇచ్చిన తేది నుంచి గల 30 రోజుల తర్వాత ఇ-వేలం ద్వారా దిగువ టేబిల్‌లో వివరించిన రిజర్వు ధరపై అమ్మవలసిన ఆవశ్యకత ఏర్పడింది. వేలం జరిగే తేది మరియు సమయంలు మరియు సర్వీసు ఏర్పాటుదారుని వివరాలు విడిగా ఇవ్వనున్న అమ్మకం ప్రకటన ద్వారా తెలుపబడును మరియు అధిక ధరను ఆఫరు చేసే వ్యక్తికి ఆస్తి అమ్మబడును. సదరు ఆస్తి ప్రయివేటు అమ్మకం ద్వారా కూడా లేదా వ్యక్తుల నుంచి కొటేషన్లు కోరటం ద్వారా కూడా బ్యాంకు ఆమోదయోగ్యమైన నియమ నిబంధనల ప్రకారం అమ్మబడును. ప్రయివేటు, అమ్మకం లేదా కొటేషన్లు కోరటం ద్వారా ఏ ఇతర వ్యక్తులకు సదరు ఆస్తిని అమ్మే ఉద్దేశ్యం మీకు ఉన్నచో సదరు ఉద్దేశ్యాన్ని ఈ లెటరు/ ప్రకటన చేరిన తేది నుంచి గల 30 రోజులలోగా మాకు తెలుపవలెను. అటుల చేయనిచో మీకు అలాంటి ఉద్దేశ్యం లేనట్లుగా భావించికొని, నేను ఇ-వేలం ద్వారా సదరు ఆస్తి, అమ్మకం చేయుదును. మీరు డిమాండ్ నోటీసు తేది 18-05-2016లో సూచించిన మొత్తాన్ని మరియు దానిపై గల వడ్డీ మరియు నేటివరకు బ్యాంకుకు అయిన ఖర్చులు మరియు కాస్ట్‌లతో గల బకాయిని, బహిరంగ వేలం కొరకు ఇవ్వబడిన నోటీసుకు లేదా కొటేషన్లు కోరటం లేదా ప్రజలనుంచి టెండర్లు కోరటం లేదా లీజు, కేటాయింపు రూపంలలో బదిలీ చేయుటకు ప్రయివేటు ఒప్పందం లేదా సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకంలకు ముందుగా బకాయిలను చెల్లించినచో షెడ్యూలులో వివరించిన ఆస్తి అమ్మకం కొరకు తదుపరి చర్యలు తీసుకోబడవు.

ఆస్తి షెడ్యూలు : ఆస్తి యావత్తు దిగువ వాటితో

ఆస్తి వివరాలు	రిజర్వు ధర
1. వ్యాపారపర ఆస్తి, స.నెం. 35/5సి1ఎ1 మరియు 82సిలో కర్నూలు 18వ వార్డు డో.నెం. 18-100ఎ49, ఇందులో షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, ప్లింత్ ఏరియా 438.01. చ.అ. కర్నూలు పట్టణం, శ్రీ బూర్మాల్‌జీకు చెందింది. **& హద్దులు.** తూర్పు ః బహిరంగ రోడ్, పశ్చిమం ః ప్రస్తుత భవనం, డి.నెం.18-100ఎ-41 నుంచి 59 వరకు, ఉత్తరం ః ప్రస్తుత భవనం, దక్షిణం ః ప్లాట్ నెం. 26	రూ. 140.00 లక్షలు
2. భూమి & భవనం - సర్వే నెం. 35/5సి1ఎ1, విస్తీర్ణం 233.61 చ.గ.జాలు. డో.నెం. 67/17ఎతో (దక్షిణ దిశ తూర్పు భాగం పడగొట్టిన గృహ ఆస్తి అనగా ప్రస్తుతం బహిరంగ స్థలం) విశ్వేశ్వరయ్య వీధి, పాత అర్బన్ బ్యాంక్ దగ్గర, 67వ వార్డు, కర్నూలు. శ్రీమతి పార్వతి బాయ్‌కు చెందింది. **& హద్దులు :** తూర్పు : మనోజ్‌కుమార్, నాథ్మల్ & యుత్తంచంద్‌ల స్థలం, పడమర ః హేమభండారి స్థలం. డో.నెం. 67/178-3ఆర్, ఉత్తరం ః రింకు స్థలం, దక్షిణం ః 17 అడుగుల వెడల్పు రోడ్	రూ. 60.00 లక్షలు
3. భూమి మరియు భవనం - ఫ్యాక్టరీ భూమి & భవనం, విస్తీర్ణం సుమారు 1.00 ఎక., స.నెం. 193లో ఉండేచోటు, చెట్లమల్లాపురం గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా. శ్రీ వివిల్వి.రంగనాథ్‌కు చెందింది. మరియు **హద్దులు :** తూర్పు ః బి.మనోజ్‌కుమార్ జైన్ గారి భూమి, పడమర ః రోడ్, ఉత్తరం ః శ్రీమతి బి.రింకు జైన్ గారి భూమి, దక్షిణం ః టి.సుధీర్‌కుమార్ గారి భూమి	రూ. 299.00 లక్షలు
4. బహిరంగ భూమి స.నెం. 272/1లో ప్లాట్ నెం. 26 & 27 బుడగ జంగాల గుడిశెలు దగ్గర, ఆయేషా మసీదు దగ్గర, నిర్మల్ నగర్ దగ్గర, బళ్లారి చౌరస్తా, కల్లూరు గ్రామం, కల్లూరు ఉప-రిజిస్ట్రేషన్ & రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు పరిధి క్రింది, విస్తీర్ణం 266.66 చ.గజాలు. వి.సత్యనారాయణ & శ్రీ బి.మనోజ్‌కుమార్‌కు చెందింది. **& హద్దులు :** తూర్పు ః ప్లెయిన్ రోడ్, పడమర ః ప్లెయిన్ రోడ్, ఉత్తరం ःప్లాట్ నెం. 28 & 29, దక్షిణం ః ప్లాట్ నెం. 24 & 25	రూ. 8.00 లక్షలు

తేది : 02-01-2018
స్థలం : కర్నూలు

సం/- (పి.నరసింహమూర్తి), అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, ఆంధ్రాబ్యాంక్

సెల్లార్లలో అక్రమ కట్టడాల కూల్చివేత

కర్నూలు (టౌన్) : సెల్లార్ల అక్రమ నిర్మాణాలను నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు బుధవారం కూల్చివేశారు. గత నెలలో కమిషనర్ డాక్టర్ సి.బి. హరినాథరెడ్డి స్థానిక అబ్దుల్లాఖాన్ ఎస్టేట్, భూపాల్ కాంప్లెక్స్, కొత్తబస్టాండ్ తదితర ప్రాంతాల్లోని వాణిజ్య సముదాయాల్లో నిర్మించిన సెల్లార్లను పార్కింగ్‌కు వినియోగించకుండా అందులో షాపులు నిర్వహించడంపై కమిషనర్ సీరియస్ అయ్యారు. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్ర మవుతోందని, వెంటనే ఆ ఆక్రమణలను తొలగించాలని ఆదేశాల జారీ చేశారు. స్పందించిన పట్టణ ప్రణాళిక అధికారులు పార్కింగ్ స్థలాన్ని వ్యాపారాల కోసం వాడుకుంటున్న వారందరికీ నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా రెండు రోజులుగా స్థానిక అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లో సెల్లార్లకు కేటాయించిన ప్రాంతంలో నిర్మించిన నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రి షబ్నం తెలిపారు. ఇప్పటికైనా కేటాయించిన స్థలాన్ని పార్కింగ్‌కే వినియోగించాలని వ్యాపారులకు సూచించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.



అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్‌లో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న సిబ్బంది

రజకుల ఆత్మగౌరవాన్ని కాపాడాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రజక సంఘం నాయకులు

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు) : రజకుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు సామాజిక రక్షణ చట్టం తేవాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.భాస్కరయ్య డిమాండ్ చేశారు. బుధవారం కార్మిక, కర్షక భవన్‌లో ఏపీ రజక వృత్తిదారుల సంఘం-2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై దాడులు, వివక్షలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వాటిని అరికట్టేందుకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ తరహాలో ప్రత్యేక రక్షణ చటం తేవాలని ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. కుల వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న రజకులకు సొంత ఇళ్లు, రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గురుశేఖర్, నాగరాజు, జేఎన్ శేషయ్య, రామన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేవీఆర్‌లో ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్‌పో

కర్నూలు సిటీ: స్థానిక కేవీఆర్ మహిళ డిగ్రీ కాలేజీలో బయోటెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో సైన్సు ఎక్స్‌పో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ సీవీ రాజేశ్వరి ప్రారంభించారు. ఇందులో బయోటెక్నాలజీ విద్యార్థులు ఇతర గ్రూప్‌లకు చెందిన విద్యార్థులకు కల్తీ ఆహారం, చక్కెరవ్యాధి, క్యాన్సర్, పర్యావరణ పరిరక్షణ, భ్రుణ హత్యలు, రక్తహీనత తదితర అంశాలపై పోస్టర్లు ఏర్పాటు చేసి వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి.ఇంద్రావతి, పి.సంగీత, తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరుప్పావై సేవ

-తిరుమల నుంచి వేదపండితుల రాక

కర్నూలు(న్యూసిటీ): పాతనగరం మాలే బాలయ్య సత్రంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీమణ్‌నారాయణస్వామికి తిరుప్పావై సేవ నిర్వహిస్తామని గోదా, విష్ణు సహస్రనామ మండలి అధ్యక్షుడు మారం నాగరాజుగుప్త తెలిపారు. కార్యక్రమానికి తిరుమలలోని వేదపాఠశాలకు చెందిన వేద పండితులు రానున్నారని.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని బుధవారం ప్రకటనలో కోరారు.



సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక చేరడంలో ఏమైనా ఇబ్బందులున్నా మరియు సాక్షి దినపత్రికకు బదులుగా ఇతర దినపత్రికలు ఏమైనా వస్తున్న యెడల క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించగలరు.

90104 27770- ACO
99124 40495 -C.M

టోల్‌ఫ్రీ నం:
1800 270 1083
(7 AM to 8 PM)

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9912220575

ఆందోళనలు..ఆగ్రహాలు

- రెండో రోజు 'జన్మభూమి'లో అధికారులకు చుక్కెదురు
- వెంకటగిరిలో దళిత మహిళా సర్పంచ్‌కు అవమానం
- సాంబగళ్లలో గ్రామస్తుల రాస్తారోకో
- మిడ్తూరులో ఎమ్మెల్యే వర్సెస్ జెడ్పీ చైర్మన్
- కర్నూలులో అధికారులను అడ్డుకున్న సీపీఎం నేతలు

కర్నూలు(అర్బన్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' జన్మభూమి – మాఊరు ' కార్యక్రమం జిల్లాలో రెండో రోజైన బుధవారం ఆందోళనలు..ఆగ్రహాలతో ముగిసింది. కార్యక్రమం జరిగిన ప్రతి గ్రామంలోనూ ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడంతో పాటు గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన అర్జీలు ఇంతవరకు పరిష్కారం కాలేదంటు అధికారులను నిలదీశారు. జన్మభూమి కమిటీలతో గ్రామాల్లో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందడం లేదని మండిపడ్డారు. డబ్బులు ముట్టజెప్పిన వారికి మాత్రమే ఆయా పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకంలో అర్హులైన వారిని కాదని, టీడీపీ వారికి మాత్రమే ఇళ్లు మంజూరు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విఠల్ నగర్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమాన్ని సీపీఎం నేతలు అడ్డుకున్నారు. గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఇచ్చిన వినతులు ఏమాత్రం పరిష్కారం కాలేదని, మాజీ కార్పొరేటర్ రాముడు ఆధ్వర్యంలో నేతలు అధికారులను నిలదీశారు.

టీజీ ఫ్యాక్టరీతో తాగునీరు కలుషితం



అధికారులను నిలదీస్తున్న ఈ. తాండ్రపాడు వాసులు

కర్నూలు సీక్యాంప్: రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ ఫ్యాక్టరీల్లోని వ్యర్థాలు గ్రామంలోని బోర్లలో కలిసి తాగునీరు కలుషితం అవుతోందని ఈ. తాండ్రపాడు వైఎస్ ఆర్‌సీపీ నాయకులు వెంకటేష్, వేణుగోపాల్, వెంకటేశ్, సురేష్‌లు అధికారులను నిలదీశారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఈ.తాండ్రపాడులో జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. అధికారులు ఉపన్యాసాలు ఇస్తుంటే వైఎస్ఆర్ సీపీ నాయకులు అడ్డుకున్నారు. టీజీ వెంకటేష్ తన ఫ్యాక్టరీల వ్యర్థాలను తుంగభద్ర నదిలో కలుపుతున్నారని.. ఆ నీళ్లే పైప్‌లైన్ల ద్వారా తాగునీరుగా వస్తున్నాయన్నారు. గ్రామంలో ఎలాంటి బోరు వేసినా నీళ్లు కలుషితం అవుతున్నాయన్నారు. తమ సమస్య ఇదేనని పరిష్కరించండి అంటూ అధికారులను నిలదీశారు.



పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న స్థానికులు

సాంబగళ్ల గ్రామస్తుల రాస్తారోకో...

గడిచిన జన్మభూమి కార్యక్రమాల్లో తమ గ్రామానికి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని వినతిపత్రాలు అందించినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదని నిరసన వ్యక్తం చేస్తూ సాంబగళ్ల గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్తులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. విషయాన్ని జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని హామీ ఇచ్చి జన్మభూమి కార్యక్రమాన్ని మమ అనిపించారు.

ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులకు అందని సమాచారం ...

బనగానపల్లె మడలం ఎర్రగుడిలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి ఎంపీపీ సాలమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రాజగోపాల్‌కు సంబంధిత అధికారులు ఎలాంటి సమాచారం అందించనట్లు తెలిసింది. ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఊర్లోనే ఉన్నా, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డిని వేదిక మీదకు ఆహ్వానించి కార్యక్రమాన్ని నిర్వహించడం విమర్శలకు దారితీసింది.

దళిత సర్పంచ్‌కు అవమానం



పంచాయతీ కార్యాలయం మెట్లపై కూర్చొని ఉన్న సర్పంచ్ సాలమ్మ (నీలం రంగు చీర కట్టుకున్న మహిళ)

కోడుమూరు: వెంకటగిరి గ్రామంలో జరిగిన జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో దళిత సర్పంచ్ సాలమ్మకు అవమానం జరిగింది. సభాధ్యక్షురాలిగా కార్యక్రమాన్ని నడపాల్సిన ఆమెను వేదికపై రానివ్వలేదు. నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల అధికారులంతా సభలో ఆశీనులై కూర్చొని ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్నారు. తనను సభావేదికపైకి ఆహ్వానించకపోవడంతో సర్పంచ్ సాలమ్మ మాత్రం దిక్కుతోచని స్థితిలో పంచాయతీ కార్యాలయం మెట్లపై దిగాలుగా కూర్చున్నారు. దాదాపు గంటకు పైగా జన్మభూమి కార్యక్రమం నడిచినా సర్పంచును వేదికపైకి పిలువకపోవడంతో అక్కడున్న విలేకరులు గమనించి ఫొటోలు తీశారు. అయినప్పటికీ అధికారులు అప్రమత్తం కాలేదు. కొంత సేపటికి విషయం తెలుసుకున్న అధికారులు మహిళా సర్పంచ్‌ను వేదికలోని ఓ చివరిలో కూర్చొబెట్టారు. ప్రభుత్వపరంగా ఎలాంటి హోదాలో లేని వ్యక్తులైన టీడీపీ నేతలు అనుగొండ గంగాధర్, చంద్రన్న జన్మభూమి కార్యక్రమ సభలో కూర్చొని తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తోందని ప్రగల్భాలు పలికారు. ప్రొటోకాల్ ప్రకారం గ్రామ మొదటి పౌరురాలైన సర్పంచ్‌ను గౌరవించి ఆమె అధ్యక్షతన సభను నిర్వహించాలన్న విజ్ఞతను అధికారులు గాలికొదిలేశారు. కేవలం దళిత సర్పంచ్ అయినందు వల్లే సాలమ్మను అధికారులు గౌరవించలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా నేతలు ఆంధ్రయ్య, సప్పోగు నాగేష్ ఆరోపించారు.

జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ

- నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య



నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య మాట్లాడుతుండగా అడ్డుతగులుతున్న జెడ్పీ చైర్మన్ రాజశేఖర్

మిడుతూరు: జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రంలో దోపిడీ జరుగుతోందని నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య ఆరోపించారు. తలముడిపి గ్రామంలో సర్పంచ్ రామచంద్రుడు అధ్యక్షతన బుధవారం.. జన్మభూమి – మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో కమీషన్లు దండుకుంటోందని ఆరోపించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి పంచాయతీకి రూ.25 వేలు విలువ చేసే కంప్యూటర్లను రూ. 47 వేలకు కొనుగోలు చేశారని, రూ. 20 చేసే చెత్త బుట్టలను రూ. 62 కొనుగోలు చేశారని.. ఏ మేరకు అవినీతి జరిగిందో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతున్న సమయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి మైకును లాక్కొని అదే రూ. 27 వేలకు కంప్యూటర్లను మీరు సరఫరా చేస్తారా అని ప్రశ్నించారు. అనంతరం జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీంతో ఎమ్మెల్యే ఐజయ్య , వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగాల భరత్ కుమార్‌రెడ్డి, కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వంగాల సిద్దారెడ్డిలు స్పందించి.. ఎవరు ఆస్తులు పెంచుకున్నారో బహిరంగ చర్చకు రావాలని టీడీపీ నాయకులకు సవాల్ విసిరారు. అనంతరం టీడీపీ నాయకులు అర్ధంతరంగా గ్రామ సభ నుంచి నిష్క్రమించారు. ఓ వైపు ఎమ్మెల్యే ఐజయ్య నూతన రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేస్తుండగా మండల స్థాయి అధికారులందరూ టీడీపీ నాయకులతో వెళ్లిపోవడం గమనార్హం. కార్యక్రమంలో ఎంపీపీ గుండం సీతమ్మ, సహకార సొసైటీ అధ్యక్షుడు కాతా రమేష్‌రెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ గుండం రమణారెడ్డి, నోడల్ అధికారిణి జయప్రద, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో 252 గ్రామ సభలు

- జిల్లా కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కొండారెడ్డి ఫోర్టు): జిల్లాలో జనవరి రెండో తేదీ ప్రారంభమైన జన్మభూమి–మా ఊరు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. మొదటి రోజు తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్‌లో గ్రామానికి రోడ్డు కావాలని ప్రజలు నిరసన తెలపడం మినహా మరెక్కడా అటంకాలు కలుగలేదన్నారు. రెండు రోజులు కలిపి గ్రామీణ ప్రాంతాల్లో 188, పట్టణ ప్రాంతాల్లో 64 మొత్తం 252 గ్రామ సభలను నిర్వహించినట్లు చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో జిల్లాకు 27, 940 రేషన్‌కార్డులు మంజూరైనట్లు చెప్పారు. వీటిని ఏడో తేదీ నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. అలాగే 5019 మందికి ఇళ్ల స్థలాలు, వడ్డీలేని రుణాల కింద 20.47 కోట్లు, చంద్రన్న బీమా కింద 8.42 కోట్లు, చంద్ర బీమా స్కాలర్‌షిప్పుల కోసం రూ. 14.17 కోట్లు, లేబర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 959 టూల్‌కిట్ల కోసం రూ. 23 లక్షలు మంజూరైనట్లు చెప్పారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు



ఉంగరానిగుండ్ల గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

డోన్ రూరల్: అర్హులందరికీ రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, పక్కా గృహాలు అందజేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఉంగరానిగుండ్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి– మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్పంచ్ రాముడు అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో కలెక్టర్ మాట్లాడారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి కోడిగుడ్ల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేసేందకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ అధికారులు చేపట్టిన శ్రీమంతం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని.. గర్భిణిలను ఆశీర్వదించారు. ఎమ్మెల్సీ శమంతకమణి, మార్కెట్ యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, ఎంపీడీఓ క్యాథరిన్, తహసీల్దార్ మునికృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి

- ఐజీ మహ్మద్ ఇక్బాల్

నందికొట్కూరు: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఐజీ మహ్మద్ ఇక్బాల్ అన్నారు. నందికొట్కూరు పట్టణంలోని 5వ వార్డులో కౌన్సిలర్ ముర్తుజావలి అధ్యక్షతన బుధవారం.. జన్మభూమి–మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐజీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పిల్లలను బడికి పంపి చదివించాలన్నారు. విద్యలో రాణించినప్పుడే జన్మనిచ్చిన గడ్డకు ఏదో ఒక రూపంలో సేవలు చేయగలుగుతారన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అందరూ ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ రాజశేఖర్, పురపాలక సంఘం చైర్ పర్సన్ సుబ్బమ్మ, కమిషనర్ కేఎల్ఎన్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీఓ రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐజీ మహ్మద్ ఇక్బాల్

దేవాదాయ శాఖపై

ఏసీబీ నిఘా



- ఈవోల ఆస్తులపై ఆరా
- ఆస్తుల వివరాల సేకరణ
- అవినీతి అధికారుల్లో మొదలైన ఆందోళన

కర్నూలు(న్యూసిటీ) :

దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలు ఆలయాల కార్యనిర్వహణాధికారుల(ఈఓలు)పై అవినీతి నిరోధక శాఖ నిఘా పెట్టినట్లు సమాచారం. జిల్లాల్లోని పలు ఆలయాల ఈఓలు భారీగా అక్రమార్జనకు పాల్పడుతుండడంతో ఏసీబీ అధికారులు వారి ఆస్తుల వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. దేవాలయాల్లో బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక పూజలు తదితర వాటిలో ఈఓలు తప్పుడు లెక్కలు రాసి నిధులను కాజేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆలయాల హుండీ లెక్కింపుల్లో చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ప్రచారం ఉంది. ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారన్న సమాచారం తెలియడంతో కొందరు ఈఓలు ఆందోళన చెందుతున్నట్లు సమాచారం.

ఏసీబీ వలలో అధికారులు..

అక్రమాస్తుల కేసులో శ్రీశైలం మాజీ ఈఓ సాగర్‌బాబును 2016లో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. దేవాదాయ శాఖ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, బిందుబాయి అర్చకుల వివాహ రుణం మంజూరు చేయడానికి లంచం తీసుకుంటుండగా గతేడాది సెప్టెంబర్‌లో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తాజాగా ఏసీబీ అధికారులు అవినీతి అధికారుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలియడంతో వారిలో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది.

అక్రమాలు ఇలా..

- అమ్మవార్లు, స్వామివార్లకు భక్తులు తలనీలాలను సమర్పిస్తారు. ఏటా జరిగే తల నీలాల టెండర్లలో కాంట్రాక్టర్లతో లోపాయికారీ ఒప్పందాన్ని కుదుర్చుకుని తలనీలాలను తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. వీటిల్లో లక్షలాది రూపాయలను ఈఓలు వెనకేసుకుంటున్నట్లు తెలిసింది.
- ఏటా పుష్య, మాఘ, ఆషాఢ, శ్రావణ, అశ్వయుజ, కార్తీక మాసాల్లో అమ్మవార్లు, స్వామివార్లకు బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఆయా ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లను వేయిస్తారు. ఇందులో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై వేలాది రూపాయలను నొక్కేస్తున్నట్లు సమాచారం.
- బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం ప్రసాదం తయారు చేయిస్తారు. ప్రసాదం తయారీ వస్తువులకయ్యే మొత్తంలో కూడా వాటాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.
- దేవాలయాల్లో జరిగే మెయింటెనెన్స్ పనుల్లో బినామీ కాంట్రాక్టర్‌తో నామినేషన్లు వేయించి, ఈఓలే ఆ పనులు చేయిస్తున్నట్లు సమాచారం. ఆర్‌ఎస్ రంగాపురం సమీపంలోని మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి, కొలను భారతి, మహానందిలోని మహానందీశ్వర స్వామి తదితర ఆలయాల్లో మెయింటెనెన్స్ పనుల్లో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై స్వాహా చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.
- ట్రావెలింగ్ అలవెన్సులు, కార్ల అలవెన్సుల్లో వేలాది రూపాయలను మింగేస్తున్నట్లు సమాచారం.
- బ్రహ్మోత్సవాలు జరగడానికి ముందుగా ఆయా దేవాలయాల్లో సున్నం, వివిధ రంగులు వేయిస్తారు. వీటి లెక్కట్లో తేడాలు చూపి వేలాది రూపాయలు స్వాహా చేస్తున్నట్లు తెలిసింది.

గొర్రెల మందపై దూసుకెళ్లిన ఫ్లయాష్ ట్యాంకర్

– 19 జీవాల మృతి

కోవెలకుంట్ల: కోవెలకుంట్ల– జమ్మలమడుగు ఆర్‌అండ్‌బీ రహదారిపై గుళ్లదూర్తి గ్రామం వద్ద బుధవారం గొర్రెల మందపై ఫ్లయాష్ ట్యాంకర్ దూసుకెళ్లింది. ఘటనలో 19 జీవాలు ట్యాంకర్ కిందపడి మృతి చెందాయి. వివరాలిలా ఉన్నాయి.. ఉయ్యాలవాడ మండలం నర్సిపల్లెకు చెందిన గొర్రెల కాపరి మద్దిలేటిస్వామి బేతంచెర్ల సమీపంలోని కొండ ప్రాంతాల్లో గొర్రెలను మేపుకుని స్వగ్రామానికి తోలుకెళుతుండగా జమ్మలమడుగు నుంచి వస్తున్న ఫ్లయాష్ ట్యాంకర్ గొర్రెల మందపై దూసుకెళ్లి ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో సుమారు రూ. 2 లక్షలు విలువ చేసే గొర్రెలు మృతి చెందాయి. మరో ఐదింటికి గాయాలయ్యాయి. ఎస్‌ఐ శ్రీధర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

సేల్స్‌ట్యాక్స్ అధికారుల దాడులు



కూరగాయల మార్కెట్ రోడ్డులో మూతబడిన దుకాణాలు

బనగానపల్లె రూరల్: పట్టణంలో సేల్స్‌ట్యాక్స్ ఆఫీసర్ సువర్ణరాణి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. వినియోగదారులకు సక్రమంగా బిల్లులు చెల్లించని వెంకటరమణ జ్యువెలర్స్, విజయక్లాత్ స్టార్స్, వెంకటేశ్వర ట్రేడింగ్ అండ్ జనరల్ స్టోర్స్, నాగన్న జనరల్ స్టోర్స్‌లకు రూ.20 వేల చొప్పున జరిమానా చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అలాగే కళాంజలి డ్రసెస్, వైష్ణవి డ్రసెస్ దుకాణాలకు రిజిస్ట్రేషన్ లేకపోవడంతో జరిమానా చెల్లించాలని నోటీసులు ఇచ్చినట్లు సేల్స్‌ట్యాక్స్ ఆఫీసర్ తెలిపారు. ఇదిలా ఉండగా దాడుల సమాచారం ముందుగానే వ్యాపారులకు తెలియడంతో పట్టణంలోని చాలా దుకాణాలను మూసివేశారు.

ఐదుగురికి చేరిన మృతుల సంఖ్య



ఈరయ్య (ఫైల్)

ఎమ్మిగనూరు : మండలంలోని కోటేకల్ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదం మృతుల సంఖ్య ఐదుగురికి చేరింది. ప్రమాదంలో నలుగురు మృతి చెందిన విషయం తెలిసింది. ఘటనలో తీవ్రంగా గాయపడిన కోటకల్‌కు చెందిన ఈరయ్య (56)ను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పోలీస్ కాలనీలో దొంగలు పడ్డారు..!

– రూ.4 లక్షల నగదు, 6 తులాల బంగారం అపహరణ

కర్నూలు : కల్లూరు ఎస్టేట్‌లోని పోలీస్ కాలనీలో పట్టపగలే దొంగలు చోరీకి తెగబడ్డారు. వివరాలిలా ఉన్నాయి.. కాలనీలో నివాసముంటున్న జూటూరు ప్రకాష్ సమీపంలోని సబ్బుల ఫ్యాక్టరీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి శుభకార్యానికి బయటకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి గదిలో ఉన్న బీరువాను బద్దలుకొట్టి అందులో రూ.4 లక్షల నగదు, 6 తులాల బంగారు, వెండి ఆభరణాలను మూటకట్టుకుని ఉడాయించారు. ప్రకాష్ ఇంటికొచ్చేసరికి తలుపులు తెరచి ఉన్నాయి. గదిలోకి వచ్చి చూడగా బీరువాలోని సామాన్లన్నీ చిందరవందరగా పడివుండటంతో చోరీ జరిగిందని నిర్ధారించుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. కర్నూలు డీఎస్పీ ఖాదర్‌బాషా నాల్గవ పట్టణ పోలీసు అధికారులతో కలిసి ఘటనా స్థలాన్ని సందర్శించారు. ఫింగర్‌ప్రింట్స్ సిబ్బందిని రప్పించి ఆధారాలు సేకరించారు. సమీపంలో సీసీ కెమెరాలు ఉండటంతో అందులో ఉన్న ఫుటేజ్ ఆధారంగా దొంగలను గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు నాల్గవ పట్టణ పోలీసులు తెలిపారు.

వలస కూలీ మృతి



వీరశివుడు(ఫైల్)

వెల్దుర్తి: బతుకుదెరువు కోసం వలస వెళ్లిన ఓ కూలీ అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. మండల కేంద్రానికి చెందిన మాల ఆవుల వీరశివుడు(30) ఉపాధి నిమిత్తం గుంటూరు జిల్లా మంగళగిరికి వెళ్లాడు. మంగళవారం పని చేస్తుండగా ఫిట్స్ రావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. తోటి కూలీలు ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. మృతుడికి భార్య లక్ష్మిదేవి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. బుధవారం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చారు. మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

కుటుంబ కలహాలతో మహిళ బలవన్మరణం

ఆదోని టౌన్: కుటుంబ కలహాలతో ఓ మహిళ బలవన్మరణం పొందింది. వివరాలిలా ఉన్నాయి...ఆస్పరి మండలం చిరుమాన్‌దొడ్డికి చెందిన నారాయణమ్మ(50) కుటుంబ వ్యవహారంలో బుధవారం కోడలు రామలక్ష్మితో గొడవపడింది. దీంతో కోడలు అలిగి పుట్టింటికి వెళ్లింది. దీంతో మనస్తాపానికి గురై నారాయణమ్మ ఇంట్లోనే పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకుంది. కుమారుడు బలరాముడు, కుటుంబ సభ్యులు ఆమెను ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో మృతి చెందినట్లు ఔట్‌పోస్టు హెడ్‌కానిస్టేబుల్ చింతలయ్య తెలిపారు. ఆస్పరి మండల పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి..

ఆదోని టౌన్: పట్టణంలోని ఓవర్‌బ్రిడ్జి కింద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి 50 ఏళ్లుండి తెల్లని చొక్కా, పంచె ధరించాడు. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు రైల్వే ఎస్‌ఐ సుబ్బరాయుడు తెలిపారు.

కల్తీ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ దాడులు

కర్నూలు : కల్తీ, అక్రమ మద్యం నిల్వలపై ఎక్సైజ్ అధికారులు నిఘా తీవ్రతరం చేశారు. ఉలిందకొండలోని కేసీఆర్ వైన్స్‌లో పనిచేస్తున్న లోకేష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి మద్యంలో నీళ్లు కలిపి అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో బుధవారం కర్నూలు ఎక్సైజ్ సీఐ పద్మావతి, ఎస్‌టీఎఫ్ సీఐ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా వారిద్దరిని అరెస్ట్ చేయడంతోపాటు కల్తీ చేసిన 271 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎస్‌టీఎఫ్ ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, శంకర్, హెడ్ కానిస్టేబుల్ లీలామోహన్ పాల్గొన్నారు.

తెలంగాణ మద్యం స్వాధీనం...

కర్నూలు మండలం ఆర్.కొంతలపాడులో తెలంగాణ మద్యాన్ని నిల్వ ఉంచుకుని విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం అందడంతో సీఐ పద్మావతి తన సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరమ్మ అనే మహిళను అరెస్టు చేసి 41 సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో ఎస్‌ఐ హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున పాల్గొన్నారు.

బాలసాయి ట్రస్టు భూమిపై వివాదం

కల్లూరు : ఓర్వకల్లు మండలం కాల్వ రెవెన్యూ గ్రామ పరిధిలోని 473/ఏ1 సర్వే నంబరులో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని బాలసాయి బాబా ట్రస్టుకు ప్రభుత్వం కేటాయించింది. ఇదే సర్వే నెంబరులో మరో 2 ఎకరాల భూమిని వృద్ధురాలు లక్ష్మీదేవికి భూ పంపిణీ కింద ఇచ్చారు. అయితే.. సాయిబాబా ట్రస్టుకు కేటాయించిన భూమి తనదేనంటూ వృద్ధురాలు లక్ష్మీదేవి జిల్లా కలెక్టరును ఆశ్రయించింది. దీంతో 473/ఏ1 సర్వే నెంబరులోని భూమి వివాదాస్పదంగా మారింది. సమగ్ర విచారణ జరిపి వాస్తవ విషయాలు వెలికితీసి న్యాయం చేయాలని వృద్ధురాలు లక్ష్మీదేవి కోరుతోంది.

వ్యక్తి ఆత్మహత్య

వెల్దుర్తి: పుల్లగుమ్మిలో ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ ఖాజావలి వివరాల మేరకు..గ్రామానికి చెందిన గొల్ల రమేశ్(35)కు యాదరాలకు చెందిన సుజాతతో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రమేష్ స్వగ్రామంలో అప్పు చేసి ఇళ్లు నిర్మించుకున్నాడు. అప్పు తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈక్రమంలో మంగళవారం యాదరాలకు వెళ్లాడు. సాయంత్రం బయటకు వెళ్లి మద్యంలో పురుగుల మందు కలుపుకొని తాగి ఇంటికి వచ్చి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స ఫలించకపోవడంతో రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

ఆళ్లగడ్డ రూరల్: నల్లగట్ల వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ దుర్మరణం పాలైంది. ఎస్‌ఐ రామయ్య వివరాల మేరకు శిరివెళ్ల మండలం ఎర్రగుంట్లకు చెందిన ఉసేన్‌బీ(58) బుధవారం ఉదయం పూలు అమ్ముకోవడానికి నల్లగట్లకు బస్సులో వచ్చింది. ఈక్రమంలో బస్సు దిగి రోడ్డు దాటుతుండగా నంద్యాల నుంచి ఆళ్లగడ్డ వస్తున్న బైక్ ఆమెను బలంగా ఢీకొనడంతో తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు ఆమెను నంద్యాల వైద్యశాలకు తరలిస్తుండగా బత్తలూరు సమీపంలో మృతి చెందింది. మృతురాలికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

చితికిపోయాం భయ్యా



‘భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా’ అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

‘ఆయుష్షు’ పోయండి



‘సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు’ అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

● జ‘గ’నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

● ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

● పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

● రాఖీ బంధం



● ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో... ొంగిస్తా!


గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి


మెరిసిన సంతోషం

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

కమీషన్ ఏజెన్సీ భారమాయె!

రైతుల పంట దిగుబడుల అమ్మకాల్లో ఏజెంట్లు కీలక పాత్ర పోషిస్తారు. అలాంటి వారిపై ఇప్పుడు ప్రభుత్వం భారం వేసింది. జీఓ 57 ప్రకారం మార్కెట్ కమిటీల నుంచి కమీషన్ ఏజెంట్‌గా లైసెన్స్ పొందేందుకు కనీస డిపాజిట్ లక్షన్నర రూపాయలుగా నిర్ణయించింది. వార్షిక టర్నోవర్‌ను బట్టి రూ.35 లక్షల వరకు కూడా చెల్లించాల్సి ఉంటుందని ఆ జీఓలో పేర్కొంది. దీంతో ఇక కొత్తగా లైసెన్స్ తీసుకోవాలన్నా.. రెన్యూవల్ చేసుకోవాలన్నా ఆర్థికంగా ఇబ్బందవుతోంది. దీంతో కమీషన్ ఏజెంట్లు ప్రభుత్వంపై న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నారు.

మార్కెట్ యార్డుల్లో కమీషన్ ఏజెంట్ లైసెన్స్‌కు భారీగా డిపాజిట్

- కనీసం రూ.1.5లక్షలు.. గరిష్టం రూ.35 లక్షలు
- జీవో జారీ చేసిన సర్కారు
- న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్న ఏజెంట్లు



ఆదోనిలో కమీషన్ ఏజెంట్లకు కేటాయించిన గోదాములు

ఆదోని:

జిల్లాలో 14 వ్యవసాయ మార్కెట్ యార్డులు ఉండగా ఇందులో ఆదోని, ఎమ్మిగనూరు, కర్నూలు మాత్రమే రెగ్యులేటెడ్ యార్డులు. వీటిలో తప్ప మిగిలిన యార్డుల్లో కమీషన్ ఏజెంట్లు ఉండరు. రెగ్యులేటెడ్ యార్డులలో మొత్తం ఏడు వందల మంది లైసెన్స్ కమీషన్ ఏజెంట్లుగా ఉన్నారు. ఇందులో 90 శాతం మంది దశాబ్దాల క్రితమే మార్కెట్ లైసెన్స్ ఫీజు చెల్లించి అనుమతి తీసుకున్నారు. దీంతో ఆయా మార్కెట్ కమిటీలు ఏజెంట్లకు అద్దెకు గోదాములు కేటాయించాయి. మూడు యార్డుల్లో 400కు పైగా గోదాములు ఉండగా అద్దె రూపంలో ఏటా యార్డులకు రూ.లక్షలు ఆదాయం వస్తోంది.

ప్రభుత్వ నిర్ణయంతో ఆందోళన

కొత్తగా సెక్యూరిటీ డిపాజిట్ ప్రవేశ పెడుతూ ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడంతో లైసెన్స్ ఇక భారంగా మారింది. జిల్లాలోని 90 శాతం మంది ఏజెంట్లు వచ్చే మార్చిలోగా తమ లైసెన్స్‌ను రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంది. దీంతో ఆయా యార్డుల అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. కొత్తగా ఏజెన్సీ తీసుకోవాలన్నా, రెన్యూవల్ చేసుకోవాలన్న రూ.లక్షలు చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు రూ. 3 వేలు లైసెన్స్ ఫీజు ఉండేది. ఇప్పుడు దీనికి అదనంగా సెక్యూరిటీ డిపాజిట్ కలిపి రూ.లక్షన్నర కట్టాలి. ఒకవేళ వార్షిక టర్నోవర్ పెరిగితే డిపాజిట్ కూడా భారీగా పెరుగుతోంది. రైతుకు.. ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి కమీషన్‌పై ఆధారపడి జీవించే తమకు భారీ మొత్తంలో డిపాజిట్ కట్టడం భారమవుతోందని ఏజెంట్లు వాపోతున్నారు. ఈ కొత్త జీఓతో కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ నిర్వీర్యమవ్వడమే కాక తమ వద్ద పనిచేసే వేల మంది గుమాస్తాలు ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జీఓ 57 ప్రకారం
కమీషన్ ఏజెంట్లు చెల్లించాల్సిన డిపాజిట్

వార్షిక టర్నోవర్ (రూ. కోట్లలో)	నగదు డిపాజిట్	సెక్యూరిటీ డిపాజిట్
రూ.0–1 లోపు	50,000	1,00000
రూ.1–3	100000	3,00000
రూ.3–5	200000	6,50000
రూ.5–10	300000	9,00,000
రూ.10–20	500000	15,00000
రూ.20కోట్లు పైన	10,00000	25,00000

కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ నిర్వీర్యం

ప్రభుత్వ నిర్ణయంతో కమీషన్ ఏజెంట్ల వ్యవస్థ నీరుగారే ప్రమాదం ఉంది. రూ.లక్షల్లో డిపాజిట్ చేసే ఆర్థిక స్థోమత ఏజెంట్లకు లేదు. దీంతో చాలా మంది లైసెన్స్ కోల్పోతారు. రైతులు కూడా దిగుబడులు అమ్ముకోడానికి ఇబ్బంది పడతారు. ఈ నేపథ్యంలో హైకోర్టును ఆశ్రయించి కమీషన్ ఏజెంట్ల వ్యవస్థను కాపాడుకుంటాము.

– వీరభద్రగౌడు, కమీషన్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

నోటీసులు జారీ చేశాం

మార్కెటింగ్ శాఖ రూల్ 49 ప్రకారం లైసెన్స్ రెన్యూవల్ కోసం ఏజెంట్లకు 60 రోజుల ముందు నోటీసులు జారీ చేయాలి . అయితే ఈ సారి కొత్త జీఓ ప్రకారం ఏజెట్లు చెల్లించాల్సిన మొత్తం ఎక్కువగా ఉన్నందుకు ముందుగానే నోటీసులు జారీ చేశాం. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకే ఏజెంట్లు నగదు, సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉంది. కట్టకపోతే ఏజెన్సీ రద్దు చేస్తాం.

– లావణ్య, యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి

రైతుల ఖాతాలో పేమెంట్ జమ చేయాలి

- సీసీఐ పత్తికొనుగోళ్లపై యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి లావణ్య



సీసీఐ అధికారితో చర్చిస్తున్న యార్డు కార్యదర్శి

ఆదోని: ఈ–నామ్ టెండర్లలో కొనుగోలు చేసిన పత్తికి సంబంధించిన పేమెంట్లు రైతుల ఖాతాలకే జమ చేయాలని యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి లావణ్య సూచించారు. బుధవారం కమర్షియల్ కొనుగోలులో భాగంగా టెండర్లలో పాల్గొని మార్కెట్ ధరకు పత్తి కొనుగోలు చేసే విషయమై సీసీఐ అధికారి తిరుమల రావు ఆమెతో చర్చించారు. నిబంధనల ప్రకారమైతే కమీషన్ ఏజెంట్ల ద్వార పత్తి కొనుగోలు చేస్తున్నందున పేమెంట్లను కూడా వారి ఖాతాలకే జమ చేయాల్సి ఉంటుందని సీసీఐ అధికారి ఆమె దృష్టికి తీసుకొచ్చారు. కమీషన్ ఏజెంట్లతో తాను చర్చిస్తానని..ఇప్పటికే కమిషనర్‌కు కూడా లేఖ రాశామని కార్యదర్శి వెల్లడించారు. దీంతో పత్తి కొనుగోలు చేసే విషయంపై సీసీఐ అధికారి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

మల్లన్న అన్నదాన పథకానికి విరాళం



దాతకు విరాళం బాండు అంజేస్తున్న దృశ్యం

శ్రీశైలం: శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల అన్నపూర్ణ భవన్ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం దేవస్థానం నిర్వహిస్తున్న అన్నదాన పథకానికి విజయవాడకు చెందిన బి. నవీన్ కుమార్ రూ.1,00,116 విరాళంగా అందజేశారు. బుధవార స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అన్నదాన విరాళ కేంద్రంలో పర్యవేక్షకులు మధుసూదన్‌రెడ్డికి విరాళానికి సంబంధించిన చెక్కు ఇచ్చారు. ఈ నేపథ్యంలో వారికి శ్రీశైలదేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేషవస్త్రాలు , లడ్డూప్రసాదాలను పర్యవేక్షకులు అందజేశారు.

దళితుల గ్రామ బహిష్కరణ అమానుషం



దళితులతో మాట్లాడుతున్న శ్రీనివాస్

రుద్రవరం(ఆళ్లగడ్డ): రుద్రవం మండలం నక్కలదిన్నె దళితులను గ్రామ బహిష్కరణ చేయడం అమానుషమని ఏపీ దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము పాలెం శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాబురాజ్, కై లాస్‌నాయక్, రమణయ్య, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి దేవేంద్రబాబు న్యాయవాది బాలస్వామి, సీపీఐ నాయకుడు బాబాపకృద్దీన్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లాకార్యదర్శి గురుదాస్‌లతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. అంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు అయినా ప్రభుత్వాలు దళితులకు రక్షణ కల్పించకపోవడం దారుణమన్నారు. గ్రామంలో జరిగిన సంఘటనపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. తక్షణమే దళితులకు రక్షణ కల్పించి వారికి పునరావసం కల్పించాలన్నారు. కార్యక్రమంలో దళితసంఘాల నాయకులు ఎంవీ నరసింహులు, హుసేన్ గుర్రప్ప, కొమ్ముభాస్కర్, చంటి ఓబయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

17న రైల్వే జీఎం రాక

- నంద్యాల రైల్వేస్టేషన్‌లో ముమ్మర ఏర్పాట్లు



ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న జీఎం వి.జి.భూమా

నూనెపల్లె: నంద్యాల రైల్వేస్టేషన్ తనిఖీకి సౌత్ సెంట్రల్ జీఎం వినోద్ కుమార్‌యాదవ్ ఈనెల 17న రానున్న నేపథ్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని గుంటూరు డివిజన్ డీఆర్‌ఎం వి.జి. భూమా తెలిపారు. నంద్యాల రైల్వేస్టేషన్‌ను బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి ప్లాట్‌ఫాం, సిబ్బంది క్వార్టర్స్, స్టేషన్ ఆవరణలోని దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంది గ్రూప్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఆర్‌ఓ ప్లాంట్ , రైల్వేస్టేషన్ సమీపంలోని రామాలయం వద్ద చిన్నారుల కోసం పార్క్, రెండో బుకింగ్ కౌంటర్ జీఎం ప్రారంభిస్తారని చెప్పారు. అలాగే స్టేషన్ సమీపంలోని దుకాణాల నిర్మాణాలక శంకుస్థాపన చేస్తారన్నారు. స్టేషన్‌లో సిబ్బంది సమస్యలను ఆమె స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జీఎం పర్యటనకు సంబంధించిన పనులు తనిఖీ చేశారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డి ఆమెకు వినతిపత్రం అందించారు. రైల్వేస్టేషన్ ప్రాంతంలో స్థలాన్ని కేటాయిస్తే ఉచిత మరుగుదొడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. ఆమె వెంట గుంటూరు డివిజన్ సీనియర్ అధికారులు ఉన్నారు.

దూరవిద్య కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలం టెంపుల్: శ్రీశైల దేవస్థానం పరిధిలోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానించినట్లు ఆ వర్సిటీ పీఠాధిపతి చెన్నారెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం దూర విద్య కేంద్రం ద్వారా వివిధ పీజీ కోర్సులకు ఎంఏ సంస్కృతం, టూరిజం, జ్యోతిష్యం, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్, ఎంసీజే (మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం) జ్యోతిష్యం, లలిత కళలు, టెలివిజన్, జర్నలిజమ్, సినిమా రచన, డిప్లొమా, డిగ్రీ కోర్సులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుకు చివరి ఈ నెల 20 ఆఖరు అని, అపరాద రుసుంతో ఫిబ్రవరి 28 తేదీ వరకు ఉందన్నారు. దరఖాస్తులను www.telluguunivercity.ac.in నుంచి డౌన్‌లోడ్ చేసుకుని సమర్పించవచ్చన్నారు. మరింత సమాచారానికి సెల్: 9491524018 , 99 89240806 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- టీటీడీ సీవీఎస్ఓ ఆకే రవికృష్ణ
- కప్పట్రాళ్లలో పర్యటన



ఇటుకుల తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న టీటీడీ సీవీఎస్ఓ రవికృష్ణ

కప్పట్రాళ్ల(దేవనకొండ): స్వయం ఉపాధితో యువకులు, పేదలు ఆర్థికంగా ఎదగాలని..అందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని టీటీడీ సీవీఎస్ఓ ఆకే రవికృష్ణ అన్నారు. బుధవారం కప్పట్రాళ్ల గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ఆయనతో పాటు ఎన్‌ఐఆర్‌డీఎస్‌పీఆర్ బృందం పరిశీలించింది. గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు ఇటుకుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, స్వయం ఉపాధి పొందుతున్న విధానాన్ని పరిశీలించారు. తయారీలో నాణ్యత పాటిస్తే మంచి ఉపాధి అవకాశాలు పెరుగుతాయని బృందం సభ్యులు వారికి చెప్పారు. అనంతరం తానా ఆధ్వర్యంలో నిర్మించిన స్త్రీశక్తి భవనాన్ని వారు పరిశీలించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కుటీర పరిశ్రమలను నెలకొల్పాలన్నారు. 24 మంది మహిళలు ఫినాయిల్, సబ్బుల తయారు చేయడం అభినందనీయమని చెప్పారు. అనంతరం కప్పట్రాళ్లను ఫ్యాక్షన్ రిసోర్స్ విలేజ్‌గా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆకే రవి కృష్ణ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతోనే ఇక్కడ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌ఐఆర్‌డీఎస్‌పీఆర్ బృందం సభ్యులు మహ్మద్‌ఖాన్, సీనియర్ కన్సల్‌టెంట్ నరసింహన్, మనీ, ఎంపీపీ రామచంద్ర నాయుడు, తానా సంఘం ప్రతినిధి ముప్పా రాజశేఖర్, ఏపీజీబీ ఆర్‌ఎం రామసుబ్బయ్య, ఎంపీపీ రామచంద్రనాయుడు, కోడుమూరు ఏఓ అక్బర్‌బాషా, దేవనకొండ ఎస్‌ఐ గంగమ్మయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

DRIVING SCHOOL

■ మహిళలకు శుభవార్త! ఫ్రెండ్స్ డ్రైవింగ్ స్కూల్, కర్నూలు నగరంలో 2 వీలర్ శిక్షణ లేడీ ట్రైనర్ ద్వారా 9 సం॥లు అనుభవం గల మహిళ ద్వారా శిక్షణ ఇవ్వబడును. ఆషా-79972 71644, 79970 88037. [L-700525]

Education

■ 2 సం॥రాల B.Ed సీటు కేవలం రూ॥ 25,000 మాత్రమే D.Ed సీటు (TTC) కేలవం 35,000 మాత్రమే. సంప్ర: సెల్ : 9000071144, 9908804343, 9059143 961 [T-0885375]

PG DISTANCE & EVENING COLLEGE

■ M.SC-MATHS, STATISTICS, PSYCHOLOGY, COMPUTER, IT, BOTANY, ZOOLOGY, BIOTECH, CHEMISTRY, BLISC, LLM, MBA, M.COM, MA, MCA, PG DIPLOMA, శ్రీ విజయదుర్గ డిగ్రీ కళాశాల, కో-ఎడ్యుకేషన్, 83094 04825, KNL. [L-603994]

COMPUTER EDUCATION

■ NIZAMMS (ISO Certified) : M.S. Office, DTP, Tally, Photoshop, C,C++, Java, Oracle, Hardware etc. Join NIZAMMS for the Best Computer Education. Near Raj Theatre, KNL. 98661 19944, 248444. [L-603978]

■ కేవలం Exam ఫీజుతో ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం. M.S.Office, DTP, Tally, Hardware, 'C'. ఈ రోజే సంప్ర: NICE COMPUTER EDUCATION, శ్రీరామ థియేటర్ ప్రక్కన, కర్నూలు. సెల్: 93968 61308. [L-700554]

■ IT WISDOM (NEW YEAR OFFER UPTO 30% DIS.) M.S.Office, Photoshop, P.C H.W & N.W, C, C++, JAVA, .Net, Oracle, AUTOCAD, Tally, DTP, DCA, ADCA, PGDCA etc, KNL - 97041 12524. [L-700534]

SPOKEN ENGLISH

■ NIZAMMS. ISO Certified English Training Institute. స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ & గ్రామర్ for all Competitive Exams. Near Raj Theatre, KNL. 98661 19944. [L-603977]

BED SEATS

■ 2017-18 బ్యాచ్ B.Ed. మేనేజ్‌మెంట్ సీట్లు కలవు. అర్హత : ఏదైనా డిగ్రీ పాస్. SC, ST వారు 45%, BC, OC, 50% కలిగి ఉండాలి. వెంటనే సంప్రదించండి. ప్రిన్సిపల్ - 93912 34134 [L-603983]

Real Estate

■ కొత్త బస్టాండుకు దగ్గరలో వాయిదా పద్ధతిలో షాపులు అమ్మకానికి కలవు & కర్నూలుకు అతి సమీపంలో ఓపన్ ప్లాట్లు వాయిదాల పద్ధతిలో కలవు. గుత్తి పెట్రోల్ బంక్ నుండి 3 కి.మీ దూరంలో గేటెడ్ కమ్యూనిటీ హౌసెస్ కలవు. 33x40, బ్యాంక్ లోన్ కలదు. క్రిష్ణమూర్తి-95330 49765. [L-700548]

HOUSE FOR SALE

■ నందికొట్కూరు రోడ్ నందు గోపి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ వారి శ్రీ కైలాసగిరి హోమ్స్ నందు డుప్లెక్స్ & ఇండిపెండెంట్ హౌసెస్ తక్కువ ధర, ఎక్కువ నాణ్యతతో అందిస్తున్నాము. 88863 23421 [L-603990]

Services

FURNITURE



■ శ్రీ గౌతమ్ మార్కెటింగ్ ఏజెన్సీస్ వారి బంపర్ ఆఫర్ బజాజ్ ఫైనాన్స్ ద్వారా కంతుల ప్రకారం ఫర్నీచర్ ఇవ్వబడును. ముస్లిం మ్యారేజెస్‌కు సెట్స్ లభించును. కాంగ్రెస్ ఆఫీసు ఎదురుగా, కర్నూలు. 94402 92440. [L-700536]

పుట్ట గొడుగుల పెంపకం మష్రూమ్స్ డీలర్‌షిప్

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : ఫంక్షన్లకు, మష్రూమ్ సప్లైయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-699311]

BUSINESS SERVICES



LOANS

■ కేవలం రూ. 1/- వడ్డీతో (గవర్నమెంట్ ఎంప్లాయిస్ & బిజినెస్ పీపుల్స్‌కు) లోన్స్ ఇవ్వబడును. (1 లక్ష నుండి 5 లక్షల వరకు) సంప్ర: ప్రేమ్, నంద్యాల, కర్నూలు - 70367 55734. [L- 700535]

GOLD FINANCE

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617542]

BUSINESS OFFER

■ మోను క్యాండిల్స్, నంద్యాల చెక్‌పోస్టు, కర్నూలు. ఇంట్లోనే ఉండి మైనపు వత్తులు తయారు చేసి రోజుకు 400-800 వరకు సంపాదించే అవకాశం. అచ్చు, మైనం సప్లై చేయబడును. అగ్రిమెంట్ కలదు. 90595 81265. [L- 700520]

■ శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

AYURVEDA

■ శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

SEPTIC TANK



■ సెప్టిక్‌ట్యాంక్ నిండినదా! కేవలం 10 ని॥లలో హై పవర్ మిషన్‌తో క్లీన్ చేయబడును & మినీ లారీలు బాడుగకు ఇవ్వబడును. శ్రీసాయి సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ & మినీ లారీ ట్రాన్స్‌పోర్ట్, బంగారుపేట, R.S.రోడ్, కర్నూలు. 94405 88660, 98492 29717. [L-603993]

Wanted

■ గోపి ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ నందు పనిచేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, మేనేజర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పనిమనిషి కావలెను. బిషప్ చర్చి ఎదురుగా, నంద్యాల రోడ్, కర్నూలు. 91337 15733 [L-603989]

■ కర్నూలు టౌన్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు, టెలికాలర్స్, ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. అర్హతః 10th-పిజి, జీతంః 6-12 వేలు. సెల్ : 88852 05554 [L-603996]

■ సాయిదేవ ఫార్మసి నందు మెడికల్ షాపులో అనుభవం గల / ఫ్రెషర్స్ అభ్యర్థులు వెంటనే కావలెను. సంప్రః ఇన్‌కమ్‌ట్యాక్స్ ఆఫీస్ ఎదురుగా, ఎన్ఆర్‌పేట, కర్నూలు. [L-700556]

■ అనుభవం గల బ్యూటీషియన్లు కావలెను. సంప్రః షాప్ నెం. 6,7 ఫస్ట్ ఫ్లోర్, వి.ఆర్.ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. సెల్ : 98666 41369, 96668 68909 [L-700553]

■ SSC/INTER/Degree (P/F) అయి ఖాళీగా వున్న 39 మంది స్త్రీ/పులు కావలెను. జీః 10 వేలు+కమీషన్4200+ బోనస్+ ఫ్రీ రూం. 29 సం॥లోపు వారు సంప్ర. శ్రీనివాస టాకీస్ ఎదురుగా, కల్లూరు రోడ్డు, కర్నూలు. 95502 50229 [L-700555]

■ Wanted Lady Teachers to Teach Pre-Primary, Primary & Upper Primary Classes. Qly: Degree. Brilliant E.M.School, Kappal Nagar, Kurnool. 95026 51772. [L-603991]

■ సోలార్ కంపెనీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 15 వేలు + రూం ఫ్రీ. ఇంటర్వ్యూ: 4,5-01-18, సంప్ర: నవత ట్రాన్స్‌పోర్ట్ opp: విద్యుత్ భవన్, కొత్త బస్టాండ్ కర్నూలు. 70327 82366. [L-700551]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■ SSగ్రూపు కం॥లో Allసూపర్‌వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, హెల్పర్స్, అర్జెంటుగా కావలెను. జీ: 13,000-16,000,రూం+మీసౌకర్యం.Qly: 5th - డిగ్రీ, S.S. గ్రూప్ 2-4-1033, సమత పురి కాలనీ, Hyd. 9553632447, 9553633437. [H-695588]

■ Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్(34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■ బనగానపల్లె జీవన్ హోమియోస్టోర్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఫ్యాకల్టీ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర : 9010085974. [A-304]

■ ఉద్యోగాలు: కర్నూల్, ఆధోనిలో YMMC కంపెనీలో 10th,ఇంటర్,డిగ్రీ, 28 సం.లోపు యువతీ,యువకులకు ఉద్యోగ అవకాశాలు కలవు. నో ఫీ, రూం ఫ్రీ. ✆ 9177342337. [T-0890794]

■ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ నందికొట్కూరు, బేతంచెర్ల, డోన్, ఆత్మకూరు, నంద్యాల, గుంతకల్లు, గాయిత్రి ఎస్టేట్స్ ఏరియాలలో 8 గం॥ డ్యూటీ 26 రో॥. ఫోన్ : 97011 09497. [V- 680437]

■ ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు, టీంలీడర్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH : 91005 93970,79976 63565. [V- 6164]

■ ఆంధ్రప్రదేశ్ రాజధానిలో NAAC మరియు NBA అక్రిడియేషన్ కలిగిన ఇంజనీరింగ్ కళాశాలకు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్‌గా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు కావలెను. ✆ 94923 13234 [B-2556]

■ జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సింది గా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

నాలుగు లైన్లకు రూ. : 220/-
అదనపు లైనుకు రూ. : 60/-
క్లాసిఫైడ్ డిస్‌ప్లే (Sq.Cm) : 138/-
(Width: 3.7 Cms, Height Minimum 3 Cms.)

మరిన్ని వివరాలకు సంప్రదించండి

కర్నూలు : 94909 94349, 94412 10725, 90102 99071, 99122 20574, 99122 20577, 99122 20578, 97053 47392 నంద్యాల : 99122 20581, 9553955602 ఆదోని: 9705444304, 9705444305, డోన్ : 90100 55532, ఆళ్లగడ్డ: 94400 07568 ఎమ్మిగనూరు, మంత్రాలయం: 97053 47392 ఆత్మకూరు-90102 03701

వివరాలకు : యూనిట్ కార్యాలయం, భారత్ గ్యాస్ ఫిల్లింగ్ ప్లాంట్ ప్రక్కన, నేషనల్ హైవే -7, లక్ష్మీపురం, కర్నూలు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా



కర్నూలు డిపో ఎదుట ధర్నా చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

కర్నూలు (అర్బన్): ఎమ్మిగనూరు డిపోలో తొలగించిన సర్వీసులను పునరుద్ధరించాలని, బనగానపల్లె డిపోలో కొత్త చార్ట్ అమలు చేయాలనే డిమాండ్లపై బుధవారం స్థానిక ఏపీఎస్ఆర్‌టీసీ 1, 2 డిపోల్లో కార్మికులు ధర్నా చేపట్టింది. ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి ఏవి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు, బనగానపల్లె ప్రాంతాలలో కార్మికులు చేస్తున్న ఆందోళనలకు మద్దతుగా ధర్నా నిర్వహిస్తున్నమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కర్నూలు 1, 2 డిపోల కార్యదర్శులు ఆర్‌వీఎం రావు, మహేష్, 1 డిపో అధ్యక్షులు చంటి, నాయకులు గౌడు, శివకేశన్న తదితరులు పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయులకు నేడు శిక్షణ

కర్నూలు సిటీ: జిల్లాలోని జెడ్పీ, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు తెలుగు బోధించే ఉపాధ్యాయులకు గురువారం శిక్షణ ఇవ్వనున్నట్లు డీఈఓ తహెరా సుల్తానా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వాసవీ మహిళ డిగ్రీ కాలేజీలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కార్యక్రమం జరుగుతుందని, తెలుగు భోధించే ఉపాధ్యాయులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

28న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక



కరపత్రాలను విడుదల చేస్తున్న బ్రాహ్మణ నేతలు

కర్నూలు(అర్బన్): స్థానిక దేవి ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 28వ తేదీన బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అఖిల భారత బ్రాహ్మణ ఫ్రంట్ కన్వీనర్ కె. చంద్రశేఖర్, ముఖ్య కార్యనిర్వాహకులు ఎన్‌వీ రామరాజు తెలిపారు. బుధవారం ఉదయం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరిచ వేదికకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ విరాళంగా రూ.300 తీసుకుంటామని, పేద బ్రాహ్మణ వధూవరులకు ఉచితంగా చేస్తామన్నారు. సమావేశంలో అఖిల భారత బ్రాహ్మణ ఫ్రంట్ చైర్మన్ స్వయం పాకుల శ్రీనివాసులు, వై సురేష్‌కుమార్, బొమ్మగంటి రాంబాబుశర్మ, కే నరేష్‌కుమార్, కరణం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దెకు పోస్టల్ బాక్స్ !



ఈ ఫొటోలో కనిపిస్తున్న పోస్టల్ బాక్స్ ఇటీవల కర్నూలు నగరంలోని నంద్యాల రోడ్డులో ఉన్న శకుంతల కళ్యాణ మండపం సమీపంలో ఏర్పాటు చేశారు. అసలే తపాల శాఖ ద్వారా పోస్టులు పంపే వారు తక్కువయ్యారు. కొద్దొగొప్పో పంపే వారి కోసం అక్కడక్కడ పోస్టుబాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నారు. శకుంతల కల్యాణ మండపం సమీపంలో బాక్స్ ఏర్పాటు చేసిన రెండురోజులకే స్థానికులు ఒకరు ఖాళీగా ఉన్న తన ఇంటిని అద్దెకు ఇస్తామంటూ నోటీస్‌ను 'టు లెట్' అంటూ ఫోన్ నెంబర్‌తో సహా పోస్ట్‌బాక్స్‌కు అతికించారు. మొదటగా దీనిని చూసిన వారు పోస్ట్‌బాక్స్ ఏమైనా అద్దెకు ఇస్తారేమోనని అనుమానంగా గమనించడం కనిపించింది.

– కర్నూలు(హాస్పిటల్)

పూసల కులస్తుల అభివృద్ధికి సహకరించండి

కల్లూరు (రూరల్): సమాజంలో వెనుకబడిన సంచార జాతికి చెందిన పూసల కులస్తుల అభివృద్ధికి అందరూ సహకరించాలని పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు నాయిని భాస్కర్ కోరారు. బుధవారం స్థానిక శిల్పా కృష్ణాకాంత్ ప్లాజాలో పూసల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ బలిజ, పూసల ఫెడరేషన్ రుణాలను పూసల కుల సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలసనర్సయ్య, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, యూత్ కమిటీ సభ్యుడు విక్రమ్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆంధ్రాబ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కర్నూలు శాఖ, కర్నూలు జిల్లా. ఆంధ్రప్రదేశ్
టెలిఫోన్ నెం. 08518-289570, 289546, ఇ-మెయిల్: bm0320@andhrabank.co.in

అమ్మకం ప్రకటన - ఇ. వేలం

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002లోని నిబంధన 9 ప్రకారం)
దిగువ వివరించిన వారు ఆంధ్రాబ్యాంకు, కర్నూలు శాఖ నుంచి ఋణాలు తీసుకొనిరి

క్ర.సం.	రుణగ్రస్తుడు (లు) / భాగస్వామి (లు) పేరు	చిరునామా
1)	**మెసర్స్ భానుతేజ ఇండస్ట్రీస్, ఫ్యాక్టరీ/ యూనిట్** స.నెం.193, చెట్ల మల్లాపురం గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా	**2) రిజిష్టర్డు/ అడ్మిని కార్యాలయము :** ఇ.నెం.35/142-ఎ-11, వెంకటరమణ కాలనీ రోడ్ నెం.3, కర్నూలు పట్టణం
2)	శ్రీ వి.ఎల్.వి.రంగనాథ్ తండ్రి వి.నారాయణస్వామి, మేనేజింగ్ పార్ట్‌నర్	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
3)	శ్రీ బి.శాంతిలాల్ జైన్ తండ్రి షా బూర్‌మాల్‌జి భాగస్వామి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
4)	శ్రీ వి.సత్యనారాయణ తండ్రి విఎల్‌వి రంగనాథ్, భాగస్వామి	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
5)	శ్రీ బి.సురేష్ కుమార్ జైన్ తండ్రి షా బూర్‌మాల్‌జి భాగస్వామి	డోర్.నెం. 18 100ఎ, 49 షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు

2) మార్టిగేజిదారు(లు) : మెసర్స్ భానుతేజ ఇండస్ట్రీస్

క్ర.సం.	మార్టిగేజిదారు(లు) పేరు	చిరునామా
1)	శ్రీ వి.ఎల్.వి.రంగనాథ్ తండ్రి వి.నారాయణస్వామి,	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
2)	శ్రీ వి.సత్యనారాయణ తండ్రి విఎల్‌వి రంగనాథ్	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
3)	శ్రీమతి పార్వతి బాయి భర్త బూర్‌మాల్‌జి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
4)	శ్రీమతి రింకు భర్త ముకేష్ కుమార్	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
5)	శ్రీమతి వి.సంధ్య భర్త విఎల్‌వి రంగనాథ్	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
6)	శ్రీ షా బూర్మాల్జీ తండ్రి హిమాత్ మాల్జి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
7)	శ్రీ బి.మనోజ్ కుమార్ జైన్ తండ్రి బూర్‌మాల్‌జి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు

3) గ్యారంటీదారులు/ సహ హామీదారుడు (లు) : మెసర్స్ భానుతేజ ఇండస్ట్రీస్

క్ర.సం.	మార్టిగేజిదారు(లు) పేరు	చిరునామా
1)	శ్రీ వి.ఎల్.వి.రంగనాథ్ తండ్రి వి.నారాయణస్వామి,	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
2)	శ్రీ బి.శాంతిలాల్ జైన్ తండ్రి షా బూర్‌మాల్‌జి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
3)	శ్రీ వి.సత్యనారాయణ తండ్రి విఎల్‌వి రంగనాథ్	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
4)	శ్రీ బి.సురేష్ కుమార్ జైన్ తండ్రి షా బూర్‌మాల్‌జి	డోర్.నెం. 18 100ఎ, 49 షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
5)	శ్రీమతి పార్వతి బాయి భర్త బూర్‌మాల్‌జి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
6)	శ్రీమతి రింకు భర్త ముకేష్ కుమార్	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు
7)	శ్రీమతి వి.సంధ్య భర్త విఎల్‌వి రంగనాథ్	ప్లాట్ నెం. 305, ఎస్ఎస్‌విఆర్ ప్యారడైజ్, వెంకటరమణ కాలనీ, రోడ్ నెం.3, కర్నూలు - 518 003
8)	శ్రీ షా బూర్మాల్జీ తండ్రి హిమాత్ మాల్జి	డోర్ నెం. 18 100ఎ, 49, షాపు నెం. 27, శ్రీనివాసా క్లాత్ మార్కెట్, కర్నూలు

మరియు చెల్లింపులు సక్రమంగా చెల్లించక **రూ. 2,52,25,533/-** (రెండు కోట్ల యాభై రెండు లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు) తేది 02-01-2018 నాటికి మరియు దానిపై గల వడ్డీ, కాస్ట్‌లు ఖర్చులతో కూడి బకాయి మొత్తాన్ని బ్యాంకుకు బకాయి పడ్డారు. అందువల్ల ఆంధ్రాబ్యాంకు వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 54, 2002లోని 13వ సెక్షన్ క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని నిర్వహించనున్న బహిరంగ వేలములో ఇ-వేలం ద్వారా దిగువ వివరించిన వెబ్‌సైట్ / పోర్టల్ ద్వారా అమ్మదలిచారు.
సెక్యూర్డ్ ఆస్తి రిజర్వు ధర క్రింద ఇవ్వబడింది - దీనికన్నా తక్కువకు ఆస్తి అమ్మబడదు.

సం.	ఆస్తి వివరాలు	
1	వ్యాపార ఆస్తి, స.నెం. 35/సి1ఎ & 82సిలో నిర్మించబడి, 18వ వార్డులో డో.నెం. 18-100ఎ-49 గల్లి ఇందులో షాపు నెం. 27, శ్రీనివాస క్లాత్ మార్కెట్, కర్నూలు పట్టం, శ్రీ బూర్‌మాల్‌జికు చెందింది.	రిజర్వు ధర : రూ. 140.00 లక్షలు, ఇఎండి : రూ. 14 లక్షలు (రిజర్వు ధరలో 10 శాతం) ఇఎండి తేది : 5-2-2018 నాడు లేదా ఆలోగా. ఇవేలం తేది.6-2-2018
2	నివాస బహిరంగ ప్లాట్ స.నెం. 35/5సి1ఎ1లో విస్తీర్ణం 233.61 చ.గజాలుతో డో.నెం. 67-17 ఎతో, (దక్షిణ దిశ తూర్పు భాగం తొలగించిన గృహం (ప్రస్తుతం బహిరంగ స్థలం) విశ్వేశ్వరయ్య వీధి, పాత అర్బన్ బ్యాంకు దగ్గర, 67వ వార్డు, కర్నూలు, కర్నూలు ఉప-రిజిస్ట్రేషన్ పరిధిలో శ్రీమతి పార్వతిబాయికు చెందినది	రిజర్వు ధర : రూ. 60.00 లక్షలు ఇఎండి : రూ. 6.00 లక్షలు (రిజర్వు ధరలో 10 శాతం) ఇఎండి తేది : 06-02-2018 నాడు లేదా ఆలోగా. ఇవేలం తేది.07-02-2018
3	ఫ్యాక్టరీ భూమి మరియు భవనం, ఫర్మ్ ప్లాంట్ మరియు మెషినరీ మెసర్స్ భానుతేజ ఇండస్ట్రీస్ ది, స.నెం. 193లో విస్తీర్ణం ఎం. 1.00 తో. చెట్టమల్లాపురం గ్రామం, కల్లూరు మండలం, కర్నూలు జిల్లా	రిజర్వు ధర : రూ. 299.00 లక్షలు, ఇఎండి : రూ. 29.90 లక్షలు (రిజర్వు ధరలో 10 శాతం) ఇఎండి తేది : 7-2-2018 నాడు లేదా ఆలోగా. ఇవేలం తేది. 8-2-2018
4	బహిరంగ భూమి స.నెం. 272/1, ప్లాట్ నెం. లు 26 మరియు 27, బుడగ జంగాల గుడిశలు దగ్గర, ఆయేష మసీదు దగ్గర, నిర్మల్ నగర్ దగ్గర, బళ్ళారి చౌరస్తా, కల్లూరు గ్రామం, కల్లూరు ఉప-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో, విస్తీర్ణం 266.66 చ.గజాలు, శ్రీ వి.సత్యనారాయణ మరియు శ్రీ బి.మనోజ్‌కుమార్ జైన్‌కు చెందింది.	రిజర్వు ధర : రూ. 8.00 లక్షలు ఇఎండి : రూ. 0.80 లక్షలు (రిజర్వు ధరలో 10 శాతం) ఇఎండి తేది : 08-02-2018 నాడు లేదా ఆలోగా. ఇవేలం తేది.09-02-2018

వేలంలో పాల్గొనదల్చి మరియు ఆస్తి కొనుగోలు చేయుటలో ఆసక్తియున్న వారు ఎర్నెస్టుమనీ నిమిత్తం పై టేబుల్‌లో వివరించిన (రిజర్వు ధరలోని 10 శాతం) మొత్తాన్ని EFT/RTGS/NEFT బదిలీ రూపంలో అధీకృత అధికారి, కర్నూలు శాఖ పేరిట, ఖాతా సం. 032011100002786, ఆంధ్రాబ్యాంక్, కర్నూలు. బ్రాంచి కోడ్ 0320, IFS కోడ్ ANDBOOOO320 ఖాతాకు జమ అగువిధంగా జమ చేయవలెను.

సదరు ఇఎండిని ఆయా ఆస్తులకు పట్టికలో చూపిన తేది నాటి సా. 5.00 గం.లలోగా జమ చేయవలెను. ఆసక్తి గల కొనుగోలుదార్లు ఇఎండి చెల్లించిన తర్వాత తమ పేర్లను దిగువ తెలిపిన ఇ-వేలం సర్వీసు ఏర్పాటు దారుని వద్ద నమోదు చేసుకోవాలి. మరియు వారి వినిమయ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందాలి. ఆసక్తి గల కొనుగోలుదారులు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటుకు, డేటా అప్‌లోడింగ్‌కు, బిడ్ సమర్పణకు సర్వీసు ఏర్పాటుదారుని నుంచి సహాయం పొందవచ్చును. మరియు ఇ-వేలం పై ఉచితంగా శిక్షణ కూడా పొందవచ్చును.
ఆసక్తి గల కొనుగోలుదారునికి చెల్లుబాటులోని వినియమ ఐడి/ పాస్‌వర్డ్ కలిగి మరియు NEFT/RTGS ల ద్వారా ఇఎండి చెల్లింపు నిర్ధారణ కలిగి ఉన్న వారిని మాత్రమే ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనటానికి అర్హులగుదురు మరియు అధీకృత అధికారి నుంచి ఆమోదం పొంది ఉండాలి. కనీస బిడ్ పెంపు ధరలు అప్‌సెట్ ధరలో 1 శాతం లేదా రూ. 20,000/- వంతున ఇందులో ఏది తక్కువ అయితే ఆ మొత్తంలలో ఇ-వేలం వెబ్‌సైట్ www.tenderwizard.com/ANB (ఇ-వేలం సర్వీసు ఏర్పాటుదారు) ద్వారా పై పట్టికలో తెలిపిన తేదీ నాటి 15.00 గం.ల నుంచి 16.00 గంటల మధ్యన అమ్మకం ముగిసే / పూర్తయ్యే వరకు ప్రతి దానిని 5 నిమిషాల పొడిగింపు సమయంతో నిర్వహించబడును.
ఆస్తి అధిక ధర / బిడ్ సమర్పించిన పాటదారునికి అమ్మబడును. మరియు అమ్మకం బ్యాంకుచే నిర్ధారించబడాలి. అమ్మకం తేదీ లోగా బాకీ మొత్తాన్ని పూర్తిగా రుణగ్రస్తుడు / గ్యారంటీదారుడు చెల్లించినచో అమ్మకం రద్దు చేయబడును. విజేయుడైన పాటదారుడు / కొనుగోలుదారుడు ధర/ పాట మొత్తంలోని 25 శాతాన్ని వెంటనే అధీకృత అధికారికి చెల్లించవలెను. ఒకవేళ ఆ విధంగా చెల్లించనిచో సదరు ఆస్తి మరల అమ్మకానికి ఉంచబడును. మిగిలిన 75 శాతం మొత్తాన్ని అమ్మకం నిర్ధారించబడిన 15 రోజులలోగా కొనుగోలుదారుడు చెల్లించవలెను. ఒకవేళ నిర్ణయించిన సమయంలోగ చెల్లించని పక్షములో అతను జమచేసిన మొత్తాన్ని రద్దు చేయబడును. మరియు సదరు ఆస్తిని మరల అమ్మకం చేయుటలో బ్యాంకుకు సర్వహక్కులు గలవు. బ్యాంకుకు తెలిసి సదరు ఆస్తిపై ఎన్‌కంబరెన్స్‌లు లేవు. సదరు ఆస్తిని తనిఖీ చేయుటలో ఆసక్తి గల వారు తేది 20-01-2018 నుంచి 03-02-2018లలో ఉ.11.00 గంల నుంచి సా.5.00 గం.ల మధ్యన తనిఖీ చేసుకోవలెను. వేలంలో పాల్గొనదలచిన పార్టీలు వేలంలో పాల్గొనే ముందుగా ఆస్తి పై తగు శ్రద్ధ తీసుకొని పాల్గొనవచ్చును. సదరు ఆస్తికి సంబంధించిన ఆ తర్వాత కాలంలో ఎలాంటి వివాదం ఏ రూపంలోనూనా తలెత్తినచో సదరు వాటికి బ్యాంకు బాధ్యత వహించదు.
1961 ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 194-1ఎ ప్రకారం అమ్మకం మొత్తం రూ.50,00,000/- (రూపాయలు యాభై లక్షలు) మరియు ఆపై ఉన్నచో 1 శాతం వంతున TDS వర్తించును. విజయుడైన పాటదారుడు / కొనుగోలుదారుడు 1 శాతం TDS ను అమ్మకం ధర నుంచి మినహాయించి, మరియు సదరు దానిని ఫారం నెం.16-బి ద్వారా ఆదాయపు పన్ను శాఖకు చెల్లించాలి. ఫారంలో బ్యాంకు పేరు మరియు పాన్ నెం. AABCA7375C విక్రయందారునిగా పేర్కొనాలి. మరియు TDS సర్టిఫికేటు ఆసలు రసీదును బ్యాంకుకు సమర్పించవలెను. కొనుగోలుదారుడే స్థానిక పన్నులు, ఎక్సైజ్ సుంకం మరియు ఇతర స్థానిక బకాయిలను చెల్లించవలెను. అమ్మకంకు అవసరమైన పత్రాలపై గల రిజిస్ట్రేషన్ ఖర్చులు మరియు స్టాంపు సుంకంలను కూడా కొనుగోలుదారుడే భరించవలెను. సదరు ఆస్తి సర్వీసు ఏర్పాటుదారుని వెబ్‌సైట్‌లో ఉంచిన నియమ నిబంధనలు ప్రకారం "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఉన్నది ఉన్నట్లే" ప్రాతిపదికపై అమ్మకానికి ఉంచబడును. ఆసక్తి గల పాటదారులు ఆస్తి పై గల బ్యాంకు అభియోగాలతోపాటుగా ఎలాంటి క్లెయిం, అభియోగం / ఎన్‌కంబరెన్స్‌లు, వివరాలను ఎవరి ద్వారా నైనా విచారించుకొనవలెను. మరియు తమ బిడ్‌లు సమర్పించే ముందర ఆస్తి పరిమాణం, నాణ్యత విస్తీర్ణం, హక్కులపై ఆసక్తిగల పాటదారుడు సంతృప్తి చెందవలెను. ఆన్‌లైన్ బిడ్ సమర్పించిన తర్వాత అమ్మకానికి ఉంచిన ఆస్తిపై గల అభియోగాలు/ ఎన్‌కంబరెన్స్‌లు లేదా ఏ ఇతర రూపంలోనైనా క్లైం చేసినచో అవి పరిగణించబడవు. ఆస్తి అమ్మకానికి సంబంధించి బ్యాంకు నిర్ణయమే చివరి నిర్ణయం, దానికి బద్ధులై ఉండాలి మరియు ప్రశ్నించరాదు. ఏ ఒక్క కారణం చూపకుండా అమ్మకాన్ని రద్దు చేయుటకు లేదా పొడగించుటకు అధీకృత అధికారికి సర్వహక్కులు గలవు.

పైన వివరించిన ఆస్తి ఇ-వేలం, దిగువ ఇ-వేలం సర్వీసు ఏర్పాటుదారుని ద్వారా నిర్వహించబడును.
పేరు : మెస్సర్స్ అంతరెస్ సిస్టమ్స్ లిమిటెడ్
చిరునామా : 24, సుధా కాంప్లెక్స్, 3వ దశ, 4వ బ్లాకు, బసవేశ్వర నగర్, బెంగళూరు - 560 079.
ఇ-వేలం పోర్టల్ ద్వారా : www,tenderwiazrd.com/ANB
హెల్ప్‌లైన్ నెం.లు : +91-96861 96756 (మనోహర్),+91-7893432454 (ప్రవీణ్) & 080-49352000
హెల్ప్‌లైన్ ఇమెయిల్ ఐడి : praveen.kc@antaressystems.com
ఇ-వేలంకు సంబంధించిన ఇతర వివరాలు మరియు ఇ-వేలం బిడ్‌ఫారం, డిక్లరేషన్ ఫారం మరియు విపులీకరించిన నియమ నిబంధనలను ఆంధ్రాబ్యాంకు, కర్నూలు శాఖ, కర్నూలు జిల్లా (సంప్రదించే ఫోన్ నెం. 08518-289570, మొబైల్ 7780543455) నుంచి పొందవచ్చును. మరియు అవి దిగువ వెబ్‌సైట్‌లలో కూడా లభించును.
www.tenderwizard.com/ANB; www.andhrabank.in, www.tenders.gov.in
ఇది సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని నిబంధన 8(6) మరియు నిబందన 9 క్రింద పై రుణానికి చెందిన రుణగ్రస్తుడు (లు) గ్యారంటీదారుడు (లు) / మార్టిగేజ్‌దారుడు (లు) లకు ఇవ్వబడిన నోటీసు కూడా.

తేది : 03-01-2018, స్థలం : కర్నూలు
సం/- (పి.నరసింహమూర్తి), కర్నూలు శాఖకు అధీకృత అధికారి, చీఫ్ మేనేజరు, కర్నూలు. మొబైల్. 77805 43455

త్రిబుల్ రైడింగ్ ప్రమాదకరం

- స్పెషల్ డ్రైవ్‌లో 59 వాహనాలు సీజ్
- తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్



త్రిబుల్ రైడింగ్‌లో పట్టుబడిన యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్య

కర్నూలు:
రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. యువకులు, విద్యార్థులు ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ వెళ్తూ ప్రమాదాల బారిన పడుతుండటంతో నివారణ కోసం స్పెషల్ డ్రైవ్ కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ డీఎస్పీ సి.ఎం.గంగయ్య నేతృత్వంలో సీఐ ఇస్మాయిల్ తన సిబ్బందితో నగరంలోని పలు ముఖ్య కూడళ్లలో త్రిబుల్ రైడింగ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 59 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి ట్రాఫిక్ స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన వారి తల్లిదండ్రులను బుధవారం సాయంత్రం స్టేషన్‌కు పిలిపించి డీఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. త్రిబుల్ రైడింగ్ చేస్తూ గతంలో రోడ్డు ప్రమాదాల బారిన పడిన వారి లఘుచిత్రాన్ని ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఇకపై త్రిబుల్ రైడింగ్‌కు వెళ్లమని, ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతామంటూ తల్లిదండ్రులపై ప్రమాణం చేయించారు. ప్రతి ఒక్కరూ లైసెన్సు విధిగా కలిగి ఉండాలని సూచించారు.

నవరత్నాలతో పేదలకు మేలు

- క్యాలెండర్లు పంపిణీ చేసిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు



క్యాలెండర్లు పంపిణీ చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

కర్నూలు (ఓల్డ్‌సిటీ): ప్రతిపక్ష నేత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన నవరత్నాల్లాంటి తొమ్మిది పథకాలతో రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని వైఎస్ఆర్ సీపీ నాయకుడు కటారి సురేశ్ కుమార్ పేర్కొన్నారు. కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త హాఫీజ్ ఖాన్ నవరత్నాలను పొందుపరుస్తూ నూతన సంవత్సర క్యాలెండర్లు ముద్రించారు. ఇటీవలే వాటిని ఆవిష్కరించారు. పార్టీ నాయకులు బుధవారం 23వ వార్డులోని శ్రీరామ్‌నగర్‌లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మద్దిలేటి, కిశోర్, ఏసన్న, సంపత్, ప్రసాద్, బలరామ్, గంగాధర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్‌లో రాణించాలి



మాస్టర్స్ అథ్లెట్లను అభినందిస్తున్న టీజీ భరత్

కర్నూలు (టౌన్): రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో జిల్లా మాస్టర్లు రాణించాలని యువపారిశ్రామికవేత్త టీజీ భరత్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక టీజీ నివాసంలో రాష్ట్ర పోటీల్లో పాల్గొంటున్న మాస్టర్ అథ్లెట్లను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాస్టర్స్ ఆరోగ్యంగా ఉంటూ క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలన్నారు. జిల్లా సంఘం అధ్యక్షుడు పాండురంగారెడ్డి మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 7 వరకు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో 40 మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అడ్వయిజర్ వై. రవికుమార్ పాల్గొన్నారు.

శివ దీక్షలు ప్రారంభం

కర్నూలు (న్యూసిటీ): పవిత్ర తుంగభద్ర నదీ ఒడ్డున వెలసిన నగరేశ్వరస్వామి దేవాలయంలో పలువురు శివదీక్ష స్వీకరించారు. ప్రధాన అర్చకుడు టి.రఘురామ శర్మ వారితో దీక్షను స్వీకరింపజేశారు.

నేటి నుంచి శిస్వాములకు బిక్ష

కర్నూలు(న్యూసిటీ): శివ దీక్ష స్వీకరించిన శివస్వాములకు గురువారం నుంచి బిక్ష (అన్నదానం) ఏర్పాటు చేయనున్నారు. పాతబస్టాండ్‌లోని శ్రీశైలం సత్రంలో గోవిందరాజులు, సప్తగిరి నగర్‌లోని కైలాసగిరి స్వామి దేవాలయంలో కేశకుమార్, దేవనగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో గురుస్వామి బి.వి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 11 వరకు నిర్వహించే ఈ బిక్షను శివ స్వాముల స్వీకరించాలని నిర్వాహకులు కోరారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.


జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.
కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు



How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | Child (or) Parent / Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law





Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2

9) T is the grandmother of Q. ***Ans:*** 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

11) Both P and Q are younger than V ***Ans:*** 4



నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణనాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి










ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.


దారి కనుక్కోండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

శ్రీశైలంలో 140 టీఎంసీల నీటి నిల్వ

శ్రీశైలం ప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయంలో బుధవారం సాయంత్రానికి 140.3100 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. జలాశయం నుంచి మంగళవారం రాత్రి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి నీటి విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 2,000 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజల స్రవంతికి 2,363 క్యూసెక్కులు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి 440 క్యూసెక్కులు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పంప్ మోడ్ ఆపరేషన్ ద్వారా తెలంగాణ ప్రాంతంలోని భూగర్భ జలవిద్యుత్ కేంద్రం నుంచి డ్యామ్ దిగువ భాగంలోని 3,358 టీఎంసీల నీటిని జలాశయంలోకి మళ్లించారు. ప్రస్తుతం డ్యాం నీటి మట్టం 869.70 అడుగులకు చేరుకుంది.

సీమ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం

కర్నూలు (టౌన్): నేషనల్ యువ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. సొసైటీ సౌత్ ఇండియన్ చైర్మన్ చంద్రమౌళి, స్థానిక ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి, డీఎస్‌డీఓ జనార్ధన్‌రెడ్డి తదితరులు హాజరై పోటీలను ప్రారంభించారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు


స్వామి దర్శనార్థం వస్తున్న కొండా నరహరి వరప్రసాద్

మహానంది: మహానందీశ్వరుడి దర్శనార్థం ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొండా నరహరి వరప్రసాద్ బుధవారం మహానందికి వచ్చారు. ఈ సందర్భంగా వారికి తహసీల్దార్ ఏసీ సుబ్బరాయుడు, ఆలయ ఇన్‌స్పెక్టర్ శశిధర్‌రెడ్డి స్వాగతం పలికి పూజలు నిర్వహింపచేశారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి స్వామి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేయించారు.

- గోదాముల కొరతతో నిలిచిపోయిన ఎగుమతులు
- కేంద్రాల్లో రైతుల కంటే వ్యాపారుల సరుకే అధికం
- మార్కెట్ కమిటీ గోదాముల్లో రెయిన్‌గన్‌లు


కర్నూలు మార్కెట్ యార్డులో పేరుకుపోయిన వేరుశనగ సరుకు

సరుకు ఫుల్.. గోదాములు నిల్!

ఆయిల్‌ఫెడ్ కొనుగోలు చేస్తున్న వేరుశనగ దిగుబడులు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. టన్నులకొద్దీ వచ్చిపడుతున్న దిగుబడులను నిల్వ చేసేందుకు ప్రభుత్వ గోదాములు లేకపోవడంతో ఎక్కడ ఉంచాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలోని 12 గోదాములను అధికారులు రెయిన్‌గన్లతో నింపేశారు. ఇక మిగిలిన కొన్ని గోదాములు ఇప్పటికే నిండిపోవడంతో వేరుశనగ దిగుబడులను ఆయా మార్కెట్ల ఆవరణల్లో నిల్వ ఉంచారు. కాగా ఉదయం 8గంటల వరకు మంచు కురుస్తుండటంతో సరుకు తడిసి పాడైపోయే ప్రమాదముందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు (వైఎస్ఆర్ సర్కిల్):

జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పతికొండ, డోన్, ప్యాపిలి ప్రాంతాల్లో వేరుశనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో ఇప్పటి వరకు సుమారు 4వేల మంది రైతుల నుంచి 55వేల క్వింటాళ్ల సరుకును అధికారులు సేకరించారు. ఆదోని సీడబ్ల్యూసీ గోదాములో 7వేల క్వింటాళ్ల, కర్నూలు, తదితర మార్కెట్ గోదాముల్లో మరో 10వేల క్వింటాళ్ల వేరుశనగ సరుకు మాత్రమే దాచిన అధికారులు మిగతా మొత్తం కర్నూలు మార్కెట్ యార్డు ఆవరణలో నిల్వ ఉంచారు.


కర్నూలులో ఏళ్ల తరబడి రెయిన్‌గన్‌లను వృథాగా నిల్వ ఉంచిన గోదాము

గోదాముల్లో వృథాగా పడి ఉన్న రెయిన్‌గన్‌లు

జిల్లాలోని 12 మార్కెట్ కమిటీల గోదాముల్లో రెయిన్‌గన్‌లు వృథాగా పడి ఉన్నాయి. రైతుల పంటలను కాపాడాల్సిన రెయిన్‌గన్‌లు మార్కెట్‌కమిటీ గోదాముల్లో నిరుపయోగంగా ఉన్నాయి. వీటిని భద్రపరిచేందుకు మార్కెట్ కమిటీలోని 5వేల మెట్రిక్ టన్నుల గోదాములను వినియోగిస్తున్నారు.

బోగస్ రైతుల పేరుతో వేరుశనగ విక్రయాలు

రైతుల ప్రయోజనార్థం చేపట్టిన వేరుశనగ కొనుగోలు కేంద్రాల వద్ద వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు చొరబడ్డారు. మార్కెట్ కమిటీ రోజువారి ధర ఆధారంగా రైతు వద్ద నుంచి క్వింటాలాట్ రూ.3వేలతో వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు కొనుగోలు చేస్తున్నారు. అదే సరుకును వ్యాపారులు కొనుగోలు కేంద్రాల వద్ద బోగస్ రైతుల పేర్లతో నమోదు చేసి రూ.4,450తో గిట్టుబాటు ధరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకు స్థానికంగా ఉండే కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ వ్యాపారులకు సహకరిస్తున్నారనే ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

సరుకును తరలించేందుకు ఏర్పాట్లు చేశాం

జిల్లా వ్యాప్తంగా ఆరు కొనుగోలు కేంద్రాల నుంచి 55వేల క్వింటాళ్ల వరకు వేరుశనగను కొనుగోలు చేశారు. ప్రస్తుతం గోదాములు ఖాళీ లేకపోవడంతో నెల్లూరు జిల్లా కేంద్రంతో పాటు గూడూరు, ఆత్మకూరు తదితర ప్రాంతాల్లో సరుకును నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే సరుకును లారీల్లో నెల్లూరుకు తరలిస్తున్నాం. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటాం. – **అంకిరెడ్డి, ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జ్**

కోటలో కొనసాగుతున్న నిధి వేట

చెన్నంపల్లి(తుగ్గలి): గుప్త నిధుల కోసం తుగ్గలి మండలం చెన్నంపల్లి కోటలో చేపట్టిన తవ్వకాలు కొనసాగుతూనే ఉన్నాయి. 22 రోజులుగా కోటలో అధికారుల పర్యవేక్షణలో తవ్వకాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజలు, వివిధ వర్గాల నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినా నిధి వేట మాత్రం ఆగడం లేదు. నిధి ఉందన్న ప్రచారంతో పురాతన కోటలో ఎక్కడపడితే అక్కడ తవ్వకాలు చేపట్టడడం, బురుజులు సైతం ధ్వంసం చేస్తుండడం పట్ల అన్ని వర్గాల ప్రజలు, మేధావులు ప్రభుత్వంపై మండి పడుతున్నారు. అయితే వీటిని లెక్కచేయని ప్రభుత్వం నిధి కోసం ఎన్ని రోజులైనా తవ్వకాలు చేసేలా వ్యవహరిస్తుండడం దారుణమని పలువురు ఆరోపిస్తున్నారు. తవ్వకాలను మైనింగ్ ఏడీ నటరాజ్, తహసీల్దార్ గోపాలరావు, వీఆర్‌ఓ కాశీరంగస్వామి పర్యవేక్షించారు.

కోటలో అక్రమ తవ్వకాలను ఆపాలి

కోటలో గుప్త నిధుల కోసం ప్రభుత్వం చేపట్టిన అక్రమ తవ్వకాలను వెంటనే ఆపాలని రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కోటను పరిశీలించారు. పురాతనమైన కోటలో ప్రభుత్వమే అక్రమంగా తవ్వకాలు చేపట్టడం దారుణమన్నారు. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా కోట కట్టడాలు, బురుజులు ధ్వంసం చేయడమేమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పురాతన కోటలో చేపట్టిన తవ్వకాలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఆర్‌యూఎఫ్ నాయకులు భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అమర్, కుల్లాయప్ప, నూర్‌మొహమ్మద్ ఉన్నారు.


చెన్నంపల్లి కోట బురుజులో తవ్వకాలను పరిశీలిస్తున్న ఆర్‌యూఎఫ్ అధ్యక్షులు

వైభవం.. నీలకంఠుడి ప్రభోత్సవం

- నేడు రథోత్సవం

ఎమ్మిగనూరు: బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం నీలకంఠేశ్వర స్వామి ప్రభోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రి 10.30గంటలకు ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం ఉత్సవమూర్తిని ప్రభావళిపై ఆశీనులు చేశారు. 11గంటలకు స్వామివారి ప్రభోత్సవం తేరు బజారు నుంచి ప్రారంభమై మార్కొండేయస్వామి ఆలయం వరకు సాగింది. ఉత్సవాలు దేవాదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ నిర్వాహకులు మాచాని నీలకంఠప్ప నాగరాజు, శివ, శివ కేశవల ఆధ్వర్యంలో జరిగాయి.


ప్రభోత్సవం నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

హాజరుకానున్న ప్రముఖులు

రథోత్సవానికి ఎమ్మెల్యేలు డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి, వై.బాలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సాయ సరస్వతి, వైస్‌చైర్మన్ కొండయ్యచౌదరి తదితరులతోపాటు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున ప్రజలు హాజరుకానున్నారు.

నేడు రథోత్సవం



గురువారం నిర్వహించనున్న స్వామి వారి రథోత్సవానికి ఏర్పాట్లు సిద్ధం చేశా మని ఈఓ రామాంజనేయులు తెలిపారు. మూడు ఎల్‌ఈడీ స్క్రీన్‌లతో పాటు రద్దీ దృష్ట్యా ఆలయం వద్ద, తేరు బజారులో బారీకేడ్లను ఏర్పాటు చేశామన్నారు. ఇక భక్తుల సౌకర్యార్థం 10 తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. 40మంది అదనపు కార్మికులను తీసుకున్నామని, ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. సిటీ కేబుల్ ద్వారా రథోత్సవం లైవ్ టెలికాస్టు చేస్తున్నామన్నారు. ఆదోని డీఎస్పీ ప్రసాద్ నేతృత్వంలో 8మంది సీఐలు, 20మంది ఎస్‌ఐలు, 50మంది ఏఎస్‌ఐ–హెడ్‌కానిస్టేబుళ్లు, 200మంది పీసీలు, 10మంది మహిళా పీసీలు, 40మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తామని సీఐ ప్రసాద్ తెలిపారు.

TET+DSC-హిందీ స్టేట్ ఫేమ్ ఫ్యాకల్టీచే
గత 2014 DSC లో కర్నూలు జిల్లాలో 1st, 3rd Ranks తోపాటు వందలాది హిందీ పండితులను తయారుచేసిన ఏకైక సంస్థ.
ఖాజాముద్దీన్ గారిచే సైకాలజీ 10 రోజుల్లో పూర్తి
సోషల్ హిందీలో/ మెథడ్, గ్రామర్, ఇంగ్లీష్
Vedio Classes / Online Exams | ప్రింటెడ్ మెటీరియల్ ఇవ్వబడును
భవిత+మదీనా హిందీ కోచింగ్ సెంటర్ గాంధీనగర్, కర్నూలు. 94407 38608, 93912 34134

అవనిగడ్డ ఫ్యాకల్టీ చేత
TET 1 & 2 న్యూ బ్యాచ్ సి-క్యాంప్ నందు ఈ రోజు 8 గం.ల నుండి
సైకాలజి - నాగేశ్వరరావు (7 Days)- ఈ రోజు ఉ॥ 8 గంటలకు
టీచర్స్ అకాడమి
విద్యానగర్ & సి.క్యాంప్, కర్నూలు. సెల్: 99087 98375/336

D.Ed. 2015-17 బ్యాచ్ వారి కోసం అతి తక్కువ ఫీజుతో ప్రత్యేక బ్యాచ్‌లు ప్రారంభం
TET PAPER-I & II స్పెషల్ బ్యాచ్ 4th Jan - 29th Jan (25 days) అడ్మిషన్ రిజర్వ్ చేసుకోండి
ATP : నేడు 9 am కు : సైకాలజి : పూర్ణచందర్ గారిచే క్లాసులు
KNL : నేడు 9 am కు : తెలుగు : వెంకటరావ్ గారిచే క్లాసులు
ప్రజ్ఞ అనంతపురము : 8886777020 కర్నూలు : 8341672673
TET+DSC అడ్మిషన్లు కూడా జరుగుచున్నవి
TET స్టడీ మెటీరియల్ లభించును | హాస్టల్ వసతి కలదు

TET+DSC (SGT)
DSC-2014 లో 83/106 పోస్టులు సాధించిన సంస్థ
సైకాలజి : బ్రహ్మసార్, ఇంగ్లీష్ : ఇలియాజ్, మ్యాథ్స్ : శివుడు, చైతన్య
కొత్త బ్యాచ్‌కు ఈ రోజు నుండి క్లాసులు ప్రారంభం
శ్రీ సాయిగంగ R.F. రోడ్, శివ్‌సాయి హోండా షోరూం ఎదురుగా, అనంతపురము 8341394930

TET ప్రారంభం
నేడే తరగతులు ప్రారంభం
విద్యార్థినుల కొరకు ప్రత్యేక హాస్టల్
మాకు ఎక్కడా బ్రాంచీలు లేవు
కర్నూలు ప్రతిభ 94402 55167 89851 25425

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిథ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...

చితికిపోయాం భయ్యా



‘భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా’ అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

‘ఆయుష్షు’ పోయిండి



‘సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు’ అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ‘గ’నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో...
పాలు పొంగిస్తా!



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి